


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం శ్రీ సత్యసాయి

ఆదివారం, 28 డిసెంబర్ 2025

పేజీలు 16


## సేవా ప్రచారం...

కథనం 2

# సాయియి అవతారాలు!





### ట్రస్ట్ ముసుగులో భారీగా నల్లధనం సేకరణ?

ప్రముఖులతో ఫోటో బాహ్య ప్రపంచంలో వసూళ్లు

వారంతా నావాళ్లేనంటూ పలువురికి మోసం

గత చరిత్ర టచ్ చేస్తే సాధువేషంలో మేకవన్నె పులి

### మేజర్ న్యూస్ పరిశీలనలో మరిన్ని ఆ వివరాలు లోతుగా వెళ్తే...

అనంతనగరంలోని ధర్మాస్పత్రి సమీపంతో పాటు పలుచోట్ల ఎక్కడ ఏ సేవా కార్యక్రమం జరుగుతున్న అలా వాలిపోతాడట ఈసాయియి. ఎవరు అన్నదానం చేస్తే తాను చేసినట్లుగా వెనకాల ఫ్లెక్సీ కట్టడం, ఎక్కడైనా అనాధ వ్యక్తి మృతి చెందితే అనాధ శవానికి తానే దగ్గరుండి అంత్యక్రియలు చేస్తున్నట్లుగా దాని వెనకాల కాసులు మేస్తున్న ఉదంతం. లాంటివి ఎన్నో ఇతని ఖాతాలోకి చేరుతాయి. తాను చేస్తున్న సేవలకు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో అవార్డులు వచ్చినట్లుగా ఆ అవార్డును తనకు తానే క్రియేట్ చేసుకుని సమాజంలోని పలువురు ప్రముఖులతో ఫోటోలు దిగి మరి తన అనంగు సోషల్ మీడియాతో పిక్ పబ్లిసిటీ చేసుకోవడం ఇతనికి వెన్నతో పెట్టిన విద్య.

02

అదేదో సినిమాలో పాట లాగా మన ఈ సాయియి కిస్ కిస్ కిస్ కిసుక్క ఫోటో తీసుకో పబ్లిసిటీ చేసుకో అన్నట్టుగా అనంతలో ట్రస్ట్ పేరుతో అవతారాలు బాగానే మొదలెట్టేశాడట. ఆ ప్రముఖులంతా మా వారే అన్నట్లుగా ఫోటోలు తీసుకుంటూ బాహ్య ప్రపంచంలో వసూళ్లు మొదలేట్టాడని తెలిసింది. ఇదే కాక ట్రస్ట్ ముసుగులో పలువురు అక్రమస్తిపరుల నుండి నల్లధనాన్ని కూడా భారీగానే ఆ ట్రస్టులోకి సేకరిస్తున్నారని తెలిసింది. సేవా ప్రచారం పేరుతో తీసుకుంటున్న ఆ ఫోటోలే పెట్టుబడిగా తన గత చరిత్రను తిరగరాస్తున్నారట సాదివేశంలోని ఆ మేక వన్నే పులి.

అనంతపురం, మేజర్ న్యూస్



# ఈ హాస్పిటల్‌కు మంగళం..

## 3250 బిల్లును చెల్లించలేని దౌర్భాగ్య పరిస్థితి

**ఆగిపోయిన వైద్య సేవలు**

**నిర్లక్ష్యానికి నిలువుద్దంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి**

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో ఇది పరిస్థితి**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగులకు అందించాల్సిన వైద్య సేవలలో తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ఎందుకు నిదర్శనంగా శనివారం ఈ హాస్పిటల్స్ వైద్య సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ఇదేదో సర్వర్ సమస్య అనుకునేరు ఇక్కడ ఉన్నతాధికారుల నిర్లక్ష్య వైఖరితో ఈ హాస్పిటల్కు మంగళం పాడే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో హాస్పిటల్ క సంబంధించిన బిల్లు కేవలం 3250 ను చెల్లించలేని దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. అధికారుల నిర్లక్ష్య వైఖరితో రోగులకు వైద్య సేవలలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న నేపథ్యంలో ఇలాంటి పరిస్థితి నెలకొని ఉండడం పై

మిగతా 3లో

# ప్రజల బాట పట్టిన..

## చైర్ పర్సన్ తలారి గౌతమి సోమశేఖర్



అధికారులతో కలిసి వార్డులను పరిశీలించిన. చైర్‌పర్సన్ గౌతమి

04





# రూమ్‌లో రికార్డ్ కలెక్షన్!!

**మాన్యువల్ ఈసీ పేరుతో దందా**

**రోజువారి కలెక్షన్ రూ,35వేలు పైమాటే**

**డియర్ సాక్షిగా వసూళ్లకు పాల్పడుతున్న అపరిచితులు**

03

**అనంతపురం, మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలోని రాంనగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి తాండవం చేస్తుంది . ప్రత్యేకంగా మాన్యువల్ ఈసీ విభాగంలో తీవ్రస్థాయి ఆరోపణలు వినిపిస్తున్నాయి. మాన్యువల్ ఈసీ కోసం వచ్చిన ప్రజల నుంచి ఒక్కో డాక్యుమెంట్‌కు రూ 2వేలు, అత్యవసరం అయితే రూ, 5వేలు ఇవ్వాల్సిందే లేదంటే వారం పడుతుందని అక్కడినుండి పంపించేస్తారు. నగరంలోని ప్రముఖుల కైతే రెడ్ కార్పెట్టేసి మరి వారున్నచోటికే ఆ ఆపరిచితుల అనుచరుల నుండి చేరుస్తారట

**అనంతపురం రాంనగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయం కేంద్రంగా ఆ రికార్డు రూమ్ లో రికార్డ్ స్థాయిలో కొందరు అపరిచితులు కలెక్షన్ చేస్తున్నట్లుగా తెలిసింది.**

**ఆ వసూలు చేస్తున్న కలెక్షన్ కూడా రోజుకు రూ.35వేలు పై మాటేనని సమాచారం.**

**ఆ వసూలు చేస్తున్న వ్యక్తులు కూడా కార్యాలయానికి ఎటువంటి సంబంధం లేని వ్యక్తులు అంటే మీరు నమ్ముతారా, అది కూడా ఆ శాఖ జిల్లా అధికారికి అన్నీ తెలిసే జరుగుతున్నాయంటే మీరు నమ్ముతారా. నమ్మక తప్పదం లేదు అదే అక్షర సత్యం.**

ఆ వివరాలకు వెళ్తే...



## ప్రజల సమస్యలు పరిష్కరించడానికి

# ప్రజావేదికలో తిష్ట వేసిన ఎమ్మెల్యే..

**మామిడి చెట్లు, బిందు సేద్యం పరికరాలు కాలిపోయాయంటూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన రైతు..**

**అధైర్య పడవద్దు అండగా ఉంటాం.. రైతుల కు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే..**

## పార్టీలకు అతీతంగా రైతుల సమస్యలు పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం మేజర్ న్యూస్: నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు, శనివారం ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ప్రజావేదికలో ఎమ్మెల్యే ట్విస్ట్ వేశారు. ప్రజా వేదికలో ప్రజల నుండి సమస్యలు వింటూ ప్రజల ద్వారా వినతి లను ఎమ్మెల్యే తీసుకున్నారు. కంబదూరు మండలశీ, గుళ్ళెం గ్రామానికి చెందిన వెంకటేష్ అనే రైతు కు సంబంధించిన 1300 మామిడి చెట్ల కాలిపోయి, వాటితో పాటు బిందు సేద్య పరికరాలు కాలిపోయాయని ఎమ్మెల్యే కు రైతు వివరించారు. అధికారులు సకాలంలో పరికరాలు అందిస్తామని ఇటీవల అధికారులు బదిలీ తో వెళ్లారని ఎమ్మెల్యేకు రైతు వెంకటేశులు కన్నీటి గాధను వినిపించారు. రైతు సమస్యను పరిష్కరించడానికి కోసం ఫోన్ ద్వారా ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ ఆనంద్ కు రైతు సమస్యను వివరించి, అనుమతులు ఇప్పించాలని కలెక్టర్కు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన కలెక్టర్ అనుమతులు త్వరలో ఇప్పిస్తామని హామీ ఎమ్మెల్యే రైతుకు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు

మిగతా 3లో

## చెత్త పేరుకుపోవడం ప్రమాదకరమైన సమస్య



అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ : విద్యుత్ ట్రాన్స్ఫారం వద్ద చెత్త పేరుకుపోవడం ప్రమాదకరమైన సమస్య, ఇది షార్ట్ సర్క్యూట్‌లు, అగ్నిప్రమాదాలు, విద్యుత్ అంతరాయాలకు దారితీస్తుంది. తెలుగు మీడియాలో ఇలాంటి సంఘటనలు తరచూ నివేదించబడుతున్నాయి, ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల్లో. సమస్యలుచెత్త, ధూళి పేరుకుపోవడం వల్ల ట్రాన్స్ఫార్మర్‌లో ఉష్ణం పెరిగి ఇన్సులేషన్ దెబ్బతింటుంది. ఇది స్పార్కులు, షార్ట్ సర్క్యూట్‌లకు దారితీస్తుంది, ముఖ్యంగా వర్షాల సమయంలో నీరు కలిస్తే ప్రమాదం మరింత పెరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి అబద్ధాలు పశువులు, ప్రజలకు సమస్యలు సృష్టిస్తున్నాయి.

## బోర్డులు లేకపోవడంతో గందరగోళ పరిస్థితి




అనంతపురం టౌన్ మేజర్ న్యూస్: నగరంలోని ప్రధాన విద్యుత్ కేంద్రాలకు సంబంధించి ఎలాంటి బోర్డులు లేకపోవడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. కొన్ని గ్రామాల్లో విద్యుత్ కార్యాలయాలు సూచించే బోర్డులు లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇది విద్యుత్ సేవలు, ఫిర్యాదులు చేసేందుకు ముఖ్య అవరోధంగా మారింది. సమస్యలువిద్యుత్ కార్యాలయాల సమాచారం లేకపోవడంతో గ్రామస్తులు సరైన స్థలాలకు చేరుకోలేకపోతున్నారు. ఇది మంచి సేవలు అందించడానికి అధికారులకు కూడా సమస్యగా మారుతోంది. ఫలితంగా, విద్యుత్ కోతలు, మరమ్మత్తులు ఆలస్యం అవుతున్నాయి. ప్రభావంప్రజలు దూరాలు పాకి కార్యాలయాలు వెతికి తిరుగుతున్నారు, ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఇది ప్రమాదకరం. రైతులు, చిన్న వ్యాపారులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. ఇలాంటి లోపాలు ప్రభుత్వ విధానాల్లో మెరుగులు చేయాల్సిన అవసరాన్ని చూపిస్తున్నాయి.

## రీ సర్వేపై గ్రామ సభలు.



పెద్దవడుగూరు మేజర్ న్యూస్: మండల పరిధిలోని రావులుడికి కండ్ల గూడూరు పెనకలపాడు పాడు గ్రామాలలో నాలుగవ విడత రి సర్వే లో భాగంగా నేడు రైతులకు అవగాహన కల్పించడానికి గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రీ సర్వేడిప్యూటీ తాసిల్దార్ జయమ్మ మండల సర్వేయర్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాలలో రీ సర్వే రైతులకు ఉన్న అనుమానాలను తీర్చడానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నామని రైతులు తమ పొలాలు రీ సర్వే జరిగే సమయంలో వారి హక్కు పత్రాలను సర్వే అధికారులకు చూపాలని తెలియజేశారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు సర్వేయర్లు మరియు రైతులు పాల్గొన్నారు

## ఘనంగా గవి మఠం ఏడవ పీఠాధిపతి పుణ్యారాధన



ఉరవకొండ, మేజర్ న్యూస్ : యాదవ గిరి శూన్య సింహాసనాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ జగద్గురు కరిబసవ రాజేంద్ర స్వాముల కృపతో, మఠం 8వ పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆదేశాల మేరకు, గవి మఠం ఏడవ పీఠాధిపతి జగద్గురు కరిబసవ రాజేంద్ర మహాస్వాముల పుణ్యారాధన ఘనంగా నిర్వహించారు. గవి మఠం సహాయ కమిషనర్ కే రాణి ఆదేశాల మేరకు గవి సిద్ధేశ్వర స్వామికి అర్చకులు విరుపాక్షి వేకువజామునే గణపతి పూజ, రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా జరిపారు. అనంతరం గవి మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వామి, ఆదోని చౌకి మఠం స్వాములు కళ్యాణ స్వామి ఆధ్వర్యంలో ఏడవ పీఠాధిపతి శ్రీ కరిబసవ రాజేంద్ర స్వాముల జీవ సమాధి వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మహాత్ముల దివ్య ఆధ్యాత్మిక సందేశాలను భక్తులకు వినిపించారు. తదుపరి యావన్మంది భక్తులకు అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో గవి మఠం సిబ్బంది గోపాలకృష్ణ, మధు, నారాయణస్వామి, కరిబసి, రఘు, వెంకటేశులు యావన్మంది భక్తులు పాల్గొన్నారు.

# రామస్వామి దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తాం

**స్వామి వారికి సేవ చేసే భాగ్యం లభించడం నా అదృష్టం.. లోకేంద్రనాథ్**

గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : కోదండ రామస్వామి దేవాలయాన్ని గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తామని, ఆ స్వామి వారికి సేవ చేసే భాగ్యం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నానని నూతనంగా ఎంపికైనటువంటి దేవస్థాన కమిటీ చైర్మన్ లోకేంద్రనాథ్ పేర్కొన్నారు. గుంతకల్ పట్టణంలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో నూతనంగా ఎంపికైనటువంటి కమిటీ చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూడ చైర్మన్ సోమ శెట్టి వెంకటేశ్వర్లు, గుంతకల్ మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, తగ్గిలి టిడిపి సీనియర్ నాయకులు నాగేంద్ర, డాక్టర్ సెల్ పత్తి హిమబిందు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీ కోదండ రామస్వామి ఆలయ ధర్మకర్తలుగా నియమితులైన కమిటీ సభ్యులు ఏకాగ్రతతో కృషితో స్వామివారిని సేవలు అందించి ఆయన అనుగ్రహం పొందాలని, ఆలయ అభివృద్ధిలో తోడ్పడు కావాలని కోరారు. లోకేంద్రనాథ్ మాట్లాడుతూ.. నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కమిటీ సభ్యులను కుల, మత, పార్టీల సమానత్వం ఉండేలా సభ్యులను ఎన్నిక చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసిన నాయకులను గుర్తుపెట్టుకుని ఎలాంటి విన్నపాలు చేయకుండానే కమిటీ సభ్యులుగా ఎన్నిక చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో దేవాలయాల పైన అనేక దాడులు జరిగాయని, కులమత విద్వేషాలు రెచ్చగొట్టి రాముని తలను ఖండించారని, అలాగే రథాన్ని తగలబెట్టడం చూసామని గుర్తు చేశారు. నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సహకారంతో ప్రతి ఊరిలో వెంకటేశ్వరుడు గుడి నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేసిందని దాంతో అన్నిచోట్ల ఆధ్యాత్మికత నెలకొంటుందని అన్నారు. మాపై నమ్మకంతో పదవులు ఇచ్చినందుకు రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సేవా ప్రచారం... సాయియి అవతారాలు!

*(మొదటి పేజీ తరువాయి)*

ఇదే కాదు సుమీ తన ట్రస్టుకు విరాళాలు సేకరించడమే కాకుండా, దాతలు ఇచ్చిన వాహనాలను సైతం ఉపయోగపడేటివి అమ్మేసుకుని మరికొన్ని మూలన పడేసిన చరిత్ర ఇతనిది. ఇతని పబ్లిసిటీ ఏ విధంగా ఉంటుందంటే గతంలోని మేజర్ న్యూస్ చెప్పినట్లుగా 20వేలు జీతం ఇచ్చి ఒక వ్యక్తిని ఏర్పాటు చేసు కొని అతనికి నాలుగు లక్షలు విలువైన కెమెరా తగిలించి తానేదో దేశసేవ చేస్తున్నట్లుగా కొందరు కోవర్టు మీడియా, సోషల్ మీడియాతో బాగా పబ్లిసిటీ చేసుకుంటూ పైపై నా మాత్రం దాతగా లోనంతా అక్రమాస్తిపరుల నల్లధనానికి దూతగా వ్యవహరించడమే ఇతని విధి విధానాలుగా తెలుస్తోంది. ఉదాహరణ కు ఇటీవల ఇతను ఎవరి ద్వారా సేకరించిన డబ్బుతో ఇస్కాన్ కు ఒక వాహనాన్ని బహుకరించాడు. అయితే ఆ బహుకరించిన వాహనం ఫైనాన్స్ కు సంబంధించిన విషయం ఏమార్చి అప్పగించడంతో అది కాస్త ఫైనాన్స్ వారి వచ్చి పడడంతో నవ్వుల పాలైంది. అయితే ఇందులో కూడా మన ఈ సా యి బాగానే పబ్లిసిటీ చేసుకొని ఎంత రాబట్టుకోవాలో అంత ప్రముఖులతో రాబట్టుకున్నట్లు తెలిసింది. ఇలాంటివెన్నో బాహ్య ప్రపంచంలో బయటికి రానివి. దీంతోపాటు పలు దేవాలయాల ప్రముఖ పూజారులను, ఆధ్యాత్మిక వ్యక్తులను కలిసి వారి చేత అవార్డులు పొందినట్లుగా ఫోటోలు తీసుకొని పబ్లిసిటీ చేసుకుంటూ భారీగా బయట ప్రపంచంలో వసూళ్ల దందా సాగిస్తున్నాడని తెలిసింది. అయితే ఇతను ట్రస్ట్ ముసుగులో చేస్తున్న నల్లధన సేకరణపై నిఘా దర్యాప్తు సంస్థలు నిశిత పరిశీలన చేసే మరెన్నో విషయాలు వెలుగు చూసే అవకాశం ఉంది.

**అవార్డుల పేరుతో అవినీతి దందా :** తాను చేస్తున్న సేవలకు తనకు ఈ అవార్డు ఆ అవార్డు కలెక్టర్ ఇచ్చాడు మరో అవార్డు, అప్పటి ఇప్పటి ప్రజా ప్రతినిధులు సైతం క్యూ కట్టి ఇస్తున్నారు ఇంకో అవార్డు అన్నట్లుగా ఇతను వాడితో ఫోటోలు దిగి ఆ అవార్డులో ఇతని ఫోటో పెట్టుకుని మరి వారి చేతుల మీద గానే అది తీసుకుంటున్నట్లుగా చేసుకుంటున్న ఆ పబ్లిసిటీ సేవ ముసు గులో సంపాదన కోసమే అన్నట్టుగా తయారైందని తెలిసింది. అన్నదానం సేవ సాదుత్యం ఈ మూడు మాటలే ఆయుధాలుగా మార్చుకొని ప్రజల విశ్వాసమే పెట్టుబడిగా గత పదేళ్ల నుండి పిచ్చి పిచ్చిగా మీడియాతో పబ్లిసిటీ చేసుకొని రూ, కోట్లాది రూపాయలు అక్రమార్జన గావించడనీ సమాచారం. అదే అదే గత గతంలో చెప్పినట్లుగా రోజుకో దానం ప్యాకేజీ పేరుతో ఎవరో చేసే సేవకు తానే సేవ చేస్తున్నట్లుగా ఫోటో షూట్ చేసుకుని జరుగుతున్న దందా అన్న మాట. గతంలోను మేజర్ న్యూస్ అదే చెప్పేది ఇప్పుడు అదే చెబుతుంది సేవ చేసుకునే వారికి పబ్లిసిటీ ఎందుకని. మరి మా ఈ సాయిని చేసుకుంటున్న ఆ పబ్లిసిటీ వెనుక అసలు ఆంతర్యం ఏమి దాగి ఉందో మరో కథనంలో మేజర్ న్యూస్ అందరికీ అర్థం అయ్యేలా వివరించే ప్రయత్నం చేస్తుంది.

## లక్ష్మీ చెన్నకేశవ ఆలయంలో ధనుర్మాస వేడుకలు



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : పెద్దవడుగూరు గ్రామంలోని లక్ష్మీ చెన్నకేశవ ఆలయంలో ధనుర్మాస వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు మాట్లాడుతూ డిసెంబర్ 17 నుండి ధనుర్మాసం ప్రారంభమై జనవరి 14 2026 వ సంవత్సరం వరకు ధనుర్మాస పూజలు నిర్వహించ బడుతాయి అని అందువలన ఆలయంలో పగలపత్తు ఉత్సవం జరిపి పంచామృతా ల అభిషేకం చేసి గోదా దేవి ఆరాధనలు తిరునక్షత్రాల సంప్రదాయకంగా పారాయణం చేశారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తదులు పాల్గొన్నారు.

## "నేటి దినపత్రిక సూర్య" నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తెదేపా నాయకులు



రాప్తాడు మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల తెదేపా నాయ కులు నేటి దినపత్రిక సూర్య నూతన క్యాలెం డర్ ను ఆవిష్క రించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడు తూ నేటి దినపత్రిక సూర్య అంచలంచలుగా అభివృద్ధి చెందుతూ మీడియా రంగంలో కొత్త ఒరవడిని సృష్టించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, సొసైటీ చైర్మన్ గోపాల్ , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కృష్ణ , క్లస్టర్లు నారాయణస్వామి , రాము , బోయ వెంకట్ రాముడు జూటూరు రామకృష్ణ, సర్పంచ్ నరేష్, మాజీ కన్వీనర్ నారాయణస్వామి ,ఫీల్డ్ అసిస్టెంట్లు శివ, కదిరప్ప వెంకటేష్ తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు విరాళం ఇచ్చిన డిఎన్ మూర్తి, జయచంద్ర చారి దంపతులు



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : పట్టణంలోని పట్టాభి రామస్వామి బ్రహ్మోత్సవాల కు డిఎన్ మూర్తి 10116, రూపాయలు, స్వామివారికి బ్రహ్మోత్సవాలు సందర్భంగా పుష్ప అలంకరణ అయ్యే ఖర్చు జయ చంద్ర చారి, పవిత్ర ఇస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## ర్యాలీలో పొదుపు నినాదం...

**- కార్యాలయాల్లో దుబార విధానం... -ఇది విద్యుత్ శాఖ అధికారుల తీరు..**



అనంతపురం టౌన్, మేజర్ న్యూస్ : జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల పేరిట విద్యుత్ శాఖ అధికారులు ఊరువాడ విస్తృత ప్రచారం చేస్తున్నారు. సాక్షాత్తు విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషాద్రి శేఖర్ ఆధ్వర్యంలో ఇటీవల జాతీయ వారోత్సవాల సందర్భంగా జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఆ సందర్భంలో ఇంధన పొదుపుకు సంబంధించి ఎస్ఈ కరెంట్ ఏ విధంగా ఆదా చేయాలి.. క్షేత్రస్థాయిలో ఎలా పొదుపునకు సంబంధించి అవగాహన పెంపొందించాలో పలు సూచనలు చేశారు. అయితే ఏముంది గర్వకారణం.. సమస్తం నిర్లక్ష్య పీడనం అన్నట్టుగా మారింది వ్యవహారం. ఎస్ ఈ కార్యాలయం, పవర్ ఆఫీస్ లో విద్యుత్ దుబారా ఎక్కడ చూసినా కనిపిస్తుంది. భోజన వేళలు, ఇతర సమయాల్లో కూడా అధికార సిబ్బంది సీట్ లో లేకున్నా.. లైట్లు, ఫ్యాన్లు ఆన్ చేసే ఉంచుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులే ఇంధన పొదుపు చేయకుండా.. ఉత్తుత్తి సలహాలకే పరిమితం కావడం ఇప్పుడు తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

## బడి పిల్లలకు రుచికరమైన
# భోజనం అందించాలి..
### ఎంఈఓ 2 తిమ్మప్ప



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : బడి పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప సూచించారు. మండలంలోని కొనకొండ్ల మండల పరిషత్ ఆదర్శ పాఠశాలను ఎంఈఓ 2 తిమ్మప్ప శనివారం సందర్శించారు. ప్రభుత్వం బడి పిల్లలకు అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని పరిశీలించారు. నిర్దేశిత మెనూ అనుసరించి విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని ఆదేశించారు. పాఠశాల రికార్డులు, స్టాకు వివరాలను తనిఖీ చేశారు. ప్రాథమిక తరగతి విద్యార్థులకు అమలవుతున్న 75 రోజుల గ్యారెంటీ ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాన్ని పరిశీలించి, విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను బోధించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వందరోజుల కార్యాచరణ ప్రణాళికను పరిశీలించారు. రాబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించడానికి
## ప్రజావేదికలో తిష్టవేసిన ఎమ్మెల్యే..

» మొదటి పేజీ తరువాయి



మాట్లాడుతూ... నిత్యం ప్రజా సమస్యలు పరిష్కరించడమే నా బాధ్యత అని, రైతులకు అండగా ఉండి సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా రైతుల సమస్యలు పరిష్కరిస్తామని, రైతులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రజా వేదికలో రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం రైతు సమస్యలు పరిష్కరించిన ఎమ్మెల్యేకు ప్రజలు ఘన సన్మానం చేశారు.

## రీ సర్వేతో అపరిష్కృత భూ సమస్యలు పరిష్కారం
### రాకెట్లలో రీ సర్వే గ్రామసభ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గ్రామ రైతులు ఎంతో కాలంగా భూ సమస్యలు పరిష్కారం కాక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, రీ సర్వే తో అపరిష్కృతంగా ఉన్న భూ వివాదాలు పరిష్కారం అవుతాయని రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ పవన్ కుమార్, విఆర్ఓ కృష్ణవంశీ తెలిపారు. శనివారం రెవెన్యూ అధికారులు మండలంలోని రాకెట్ల గ్రామం బీరప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో రీ సర్వే గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప తహసీల్దార్ రీ సర్వే వలన కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఇందులో భాగంగా రైతుల సమస్యలను, వారి సందేహాలను నివృత్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్వేయర్, గ్రామ పెద్దలు సిసింద్రీ, నెట్టెం రామ్మోహన్, ఎర్రి స్వామి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి భక్తులు ఇరుముడి వేడుకలు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం కలవల్లి తిప్ప గ్రామంలో అయ్యప్ప స్వామి భక్తులు ఇరుముడి వేడుకలు నిర్వహించారు. గ్రామంలో అయ్యప్ప స్వామి భక్తులు ఇరుముడి తలపై పెట్టుకొని గ్రామములో వేడుకలు నిర్వహించారు. అయ్యప్ప భక్తులు ఇరుముడి కట్టుకొని అయ్యప్ప స్వామికి దర్శనానికి బయలుదేరి వెళ్లారు. కుటుంబ సభ్యులు వారి మొక్కుబడులు తీసుకున్నారు.

## ఈ హాస్పిటల్‌కు మంగళం..

(మొదటి పేజీ తరువాయి)

సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఎప్పటికప్పుడు వైద్య సేవలలో నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలో ఇలాంటి దరిద్రమైన పరిస్థితి నెలకొందని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గుణపాఠం నేర్వని అధికార యంత్రాంగం ఉన్న తీరుతో ఇంతటి నిర్లక్ష్య వైఖరికి నిదర్శనంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ప్రభుత్వ పెద్దల వైఖరి పూర్తిగా తేటతెల్లం అవుతోందని విమర్శిస్తున్నారు. దీంతో ఆయా విభాగాలలో పూర్తిగా వైద్య సేవలు నిలిచిపోయాయి. పరిపాలన వ్యవహారం మొత్తం అస్తవ్యస్తంగా తయారైందని విమర్శలు వినిపిస్తున్నా అధికారులు మాత్రం వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని పెద్దల వ్యవహారంతో రాను రను మరింత దిగజారిపోయే పరిస్థితి నెలకొని ఉందని తీవ్ర విమర్శలు చేస్తున్నారు. రానున్న కాలంలో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొని ఉండకూడదని హెచ్చరిస్తున్నారు.

## రోబోటిక్స్, ఏఐ వినియోగంతో
# రోగులకు కచ్చితమైన వైద్య సేవలు
### - ఎస్వీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని యస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో కంప్యూటర్ విభాగం ఆధ్వర్యంలో రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు పై అవకాశాలు, పరిమితులు గురించి వన్ డే జాతీయ కాన్ఫరెన్స్ పై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి మాట్లాడుతూ నేడు వైద్య రంగంలో ఏఐ, రోబోటిక్స్ నిర్ధారణ, శస్త్రచికిత్సలు, ఔషధ పరిశోధన , రోగి సంరక్షణలో విస్తృతంగా ఉపయోగపడుతున్నాయని తెలిపారు. రోబోటిక్ శస్త్రచికిత్సలు అత్యంత ఖచ్చితత్వంతో నిర్వహించబడుతూ రోగుల కోలుకునే సమయాన్ని తగ్గిస్తున్నాయని, ఇలాంటి అకడమిక్ కార్యక్రమాలు విద్యార్థుల్లో నూతన ఆలోచనలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ముఖ్య అతిథి ప్రముఖ శాస్త్రవేత్త ప్రొఫెసర్ వి. రఘునాథ రెడ్డి హాజరై, రోబోటిక్స్, ఏఐ సాంకేతికతలు భవిష్యత్తులో విద్య, పరిశ్రమలు, ఆరోగ్యం వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తాయని తెలిపారు. నైతిక విలువలు, ఉద్యోగాలపై ప్రభావం వంటి పరిమితులను కూడా సమాజం గుర్తించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అతిథిడా. కుప్పాల సరిత మాట్లాడుతూ డేటా గోప్యత, నిఘా వ్యవస్థలు, పాక్షికత వంటి నైతిక సమస్యలు ఏఐ వినియోగంలో ఎదురవుతున్నాయని కనుక విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని సూచించారు. కీనోట్ స్పీకర్ డా. ఎన్. ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ రోబోటిక్స్, ఏఐ పరిశ్రమల రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని స్వయంచాలక యంత్రాలు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి, మానవ తప్పిదాలను తగ్గించవచ్చన్నారు. నాణ్యత నియంత్రణ, నిర్వహణ అంచనాలు, సరఫరా వ్యవస్థలను మెరుగుపరచడంలో ఏఐ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. డా. కె. నటరాజ్ మాట్లాడుతూ ఏఐ ఆధారిత విద్యా వ్యవస్థలు విద్యార్థుల సామర్థ్యానికి అనుగుణంగా బోధనను అందించవచ్చన్నారు. రోబోటిక్స్ విద్య విద్యార్థుల్లో సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు పరిశోధనా దృక్పథాన్ని పెంపొందిస్తుందని పిలుపునిచ్చారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్.వి. ప్రసాద్ మాట్లాడుతూ రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు మానవ జీవనాన్ని మెరుగుపరచే అపారమైన శక్తి కలిగి ఉన్నాయని అయితే, వాటిని బాధ్యతాయుతంగా నైతికంగా వినియోగించినప్పుడే సమాజానికి మేలు చేకూరుతుందని సరైన విధానాలు, విద్య, పరిశోధన , మానవ విలువలతో కూడిన సాంకేతిక అభివృద్ధి ద్వారా ఏఐ, రోబోటిక్స్‌ను సమతుల్యంగా వినియోగించుకోవచ్చని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో .ఎ.శ్రీనాథ్,కోఆర్డినేటర్ ఎన్.లావణ్య,ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.విక్రమ్,ఆర్గనైజింగ్ కమిటీ సి. దివ్యశ్రీ ,సి.శ్వేత,బి.జాహ్నవి,కె .సానియా కౌసర్ పి.రామకృష్ణయ్య,ఎం .శివశంకర్ రెడ్డి, అధ్యాపకులు వివిధ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అకాడమీ బోధకుడుగా నియామక పత్రం అందజేత



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం ఉంటా వుంతకల్లు జిల్లా పరిషత్ హై స్కూల్ అకాడమీ బోధకుడిగా నాగిరెడ్డి నియామకం పత్రం మండల విద్యాధికారి మల్లికార్జున, హెచ్ఎం, లలిత చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అకాడమీ బోధకుడిగా ఎంపికైన నాగిరెడ్డి మాట్లాడుతూ తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకుంటానన్నారు. మండల విద్యాధికారికి, పాఠశాల హెచ్ఎం కి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## సుమంగళికి డాక్టరేట్ ప్రదానం



అనంతపురం సిటీ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగ అధ్యాపకురాలు సి. సుమంగళికి ఎస్కేయూ డాక్టరేట్ ప్రదానం చేసిం ది. ఎస్కేయూ వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కె. మద్దిలేటి ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలోని పాడి పరిశ్రమ ద్వారా మహిళా సాధికారత అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఈ అవార్డును అందజేసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ, అధ్యాపకులు, విద్యార్థులు సుమం గళికి అభినందనలు తెలియజేశారు.

## టిప్పర్ ఢీకొని 25 గొర్రెలు మృతి



గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని కొత్తపేట గ్రామ సమీపంలో శనివారం ఇసుక టిప్పర్ఢీకరణంతో 25 గొర్రెలు మృతి చెందాయి. కొత్తపేట గ్రామానికి చెందిన రమేష్, గోవింద కిట్ట వారు గొర్రెలను మేపుకునేందుకు రోడ్డు పక్కన వెళుతుండగా గుత్తి వైపు వస్తున్న ఇసుక టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో గొర్రెల మందపై వెళ్లడంతో గొర్రెలు చనిపోయాయి డ్రైవర్ నిర్లక్ష్యంతో గొర్రెలు చనిపోయినాయని, వాటి ద్వారా సుమారు రూ.2లక్షలు నష్టం వాటిల్లిందని గొర్రెలు యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి మామిడి ఇన్చార్జ్ గుమ్మలూరు ఈశ్వర్ సంఘటన స్థలాన్నిచేరుకొని ప్రమాదాన్ని పరిశీలించారు. అనంతరం నష్టపోయిన యజమానులకు ప్రభుత్వం నుండి ఆర్థికంగా ఆదుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. టిడిపి నాయకులు రవితేజ, రవి, ఎంపిటిసి జింకల నారాయణస్వామి, కొత్తపేట గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి రగ్బీ టీమ్ ఎంపిక..



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : ఈనెల 29వ తేదీ నుంచి కర్నూల్ జిల్లాలో జరిగే రగ్బి పోటీలకు రాష్ట్రస్థాయి జట్టును ప్ సెక్రెటరీ శంకర్ ప్రకటించారు. రాష్ట్రస్థాయి రగ్బీ టీమ్ బాలికలు నందిని, సాయిశ్రీ ,అమృత, శ్రావణి, బి.గాయత్రీ, సుస్మిత, మహాలక్ష్మి త్రివేణి ,గాయత్రీ, వైజయంతి, అలేఖ్య, తేజశ్రీ, బాలురు డింపుల్ సాయినాథ్, జీవంత్, రేవంత్, రామ్ చరణ్,నవనీత్, రిషిధర్, చక్రి, హేమ సాయి, వరుణ్ సందేశ్,సాయి చరణ్, వినోద్ కుమార్,సుభాష్ లు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎస్ స్కూల్ ప్రిన్సిపల్ సాల్మన్ రాజు, పీడీ లు గట్టు నాగరాజు, సుదర్శన్, మురళి ,చంద్ర పాల్గొన్నారు.

## చురుకుగా సాగుతున్న
## ఇంటింటికి తాగునీరు కొళాయి పనులు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలము దర్గా హొన్నూర్ గ్రామంలో తెలుగు దేశం పార్టీ కూటమి ప్రభుత్వంలో మాజీ సర్పంచ్ వై కేశప్ప ఆధ్వర్యంలో 7వ వార్డులో వివిఎల్ రామాంజినేయులు ఇంటి నుండి వి నాగరాజు ఇంటి వరకు ఇంటింటికి కొళాయి సౌకర్యం తూర్పుగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో వివిఎల్ రామాంజి నేయులు పి, ముక్కన్న, ఆనంద, వివిఎల్ హిమాచల, వి నాగరాజు, లక్కప్ప, వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రూమ్‌లో రికార్డ్ కలెక్షన్!!

(మొదటి పేజీ తరువాయి)

అది లెక్క ఇలా రోజుకు రూ. 35వేలు పైమాటే వసూలు చేస్తారని, అందులో కొద్దిగా మాత్రమే ప్రభుత్వ ఖజానాకు జమ చేస్తారని మిగిలిన మొత్తాన్ని వాటాలు వేసుకొని పంచుకొని తింటారు అన్నట్లుగా తెలిసింది. అయితే ఈ పంపకాల్లో ఎవరెవరికి వాటా ఉంది అన్నది మాత్రం తెలియాల్సి ఉంది. ఈ వసూళ్లలో కొందరు కాంట్రాక్ట్ ప్రైవేట్ వ్యక్తులుపాత్ర ఎక్కువగా ఉందని సమాచారం. మరి ఇంత జరుగుతున్న బాహాటంగా వసూలు చేస్తున్న విజిలెన్స్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు కల్పించకపోవడం బాధాకరం. మేజర్ న్యూస్ చెబుతున్నది నిజమా కాదా తెలియాలన్నా రికార్డు రూమ్ లో ఉన్న సిసి ఫుటేజ్ పరిశీలన చేసిన వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం పుష్కలంగా ఉందని విశ్వసనీయ సమాచారం. ఇదే కాక రోజువారి మానువల్ ఈ సి రిజిస్టర్, ఫీజు పోలిక అనధికారిక వ్యక్తులు పనిలో పాల్గొనడం పై అంశాలన్నింటిపై నిఘా, దర్యాప్తు అధికారులు నిశిత పరిశీలన చేస్తే మరెన్నో విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని తెలిసింది.

## వైభవంగా లక్ష్మీ నరసింహా స్వామి పల్లకి సేవ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ దేవాలయం పెన్నోహోబిలం లక్ష్మీనరసింహాస్వామి వారి పల్లకి సేవ మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. ఆలయ అధికారి సీఎన్ తిరుమలరెడ్డి ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే లక్ష్మీ నరసింహ స్వామి వారి మూల విగ్రహానికి విశిష్ట పూజలు జరిపారు స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిపై కొలువు దీర్చారు. తదుపరి సతీ సమేత శ్రీవారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు ఆచరించి, భాజా భజంత్రీల నడుమ స్వామి వారిని ఆలయము చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. తదనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖ మంటపములో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, సిబ్బంది మారుతి ప్రసాద్, దండా వెంకటేశులు, ప్రకాష్, నరసింహులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ఎఫ్‌కే నయాగర జలపాతం ఎగ్జిబిషన్ ప్రారంభం..




**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** నగరంలోని రుద్రంపేట వద్ద ఎఫ్‌కే నయాగర జలపాతం ఎగ్జిబిషన్ శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు ఫకృద్దీన్ ఆధ్వర్యంలో చిన్నారులు మహ్మద్ షమ్మజ్, మున్వాజ్‌లు రిబ్బన్‌ను కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫకృద్దీన్ మాట్లాడుతూ.. తమ ఎగ్జిబిషన్‌లో ఆహ్లాదకరంగా వాటర్ ఫాల్స్ ఏర్పాటు చేశామన్నారు. అలాగే చిన్నారుల కోసం ఆట వస్తువులు, జెయింట్ వీల్, బ్రేక్ డ్యాన్సింగ్, డ్రాగన్ ట్రెయిన్ ఉన్నాయన్నారు. అదేవిధంగా యువత కోసం ఆకర్షణీయంగా సెల్ఫీ పాయింట్ కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతపురం పట్టణ ప్రజల కోసం సాయంత్రం వేళల్లో ఆటవిడుపుగా తమ ఎగ్జిబిషన్ నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు మహ్మద్ షఫి, ఖాదర్‌బాషా, చంద్రశేఖరరెడ్డి, బీఆర్ఎన్ మూర్తి, మైకిల్, మోసీ, సమ్మద్, జేఎం బాషా, షాబీర్, శిరిశాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### జెండా కట్ట పునర్నిర్మాణానికి

## అనుమతి ఇవ్వండి...

### తెలుగు దేశం పార్టీ 33వ డివిజన్ ఇంచార్జ్ సాకే జయప్ప

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** అనంతపురం ఆదర్శనగర్ నాయక్ నగర్ లోని గత 25 సంవత్సరాలుగా మతాలకి అతీతంగా పీర్ల పండగ జరుపుకుంటారు. అంగార్ వలి మహబూబ్ సుబహాని జెండా కట్ట ఇటీవల వర్షాలకి దెబ్బతిని కొంత కోల్పోవడంతో అక్కడ దాని స్థానంలో పునర్ నిర్మించడానికి స్థానికులు అంతా కలిసి అనుమతి ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామికి వినతిపత్రం ఇచ్చారు. కమిషనర్ సానుకూలంగా స్పందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



# ప్రజల బాట పట్టిన..

## చైర్ పర్సన్ తలారి గౌతమి సోమశేఖర్

**చైర్ పర్సన్ కు ఘన స్వాగతం పలికిన వార్డు మహిళలు..**

**అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తా...**

**అధికారులతో కలిసి వార్డులను పరిశీలించిన. చైర్పర్సన్ గౌతమి**

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి, అధికారులను వెంటపెట్టుకొని కొత్త తరహాంలో ప్రజల బాట పట్టిన కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్ పర్సన్ గౌతమి సోమశేఖర్, వార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 14వ వార్డులో మున్సిపల్ కమిషనర్ వంశీ భార్గవ్ కృష్ణ, మున్సిపల్ సిబ్బంది, తో కలిసి చైర్పర్సన్ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపాల్ చైర్ పర్సన్ తలారి గౌతమి సోమశేఖర్ మాట్లాడుతూ.... ఎమ్మెల్యే సురేంద్రబాబు పట్టణ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ కృషి చేస్తున్నారని, ఎమ్మెల్యే ఆదేశాల



మేరకు వారంలో మూడు రోజులు ప్రజా సమస్యలు తీర్చడానికి, ప్రజల బాటపడుతున్నావ ఎన్నారు. పట్టణంలోని 14 వ వార్డులో పారిశుద్ధ స్థితిగతులు, ప్రజా సమస్యలు, డ్రైనేజ్ వ్యవస్థ, తాగునీటి సరఫరా విద్యుత్, కాలనీలో అపరిశుభ్రత ను పరిశీలించామన్నారు. ప్రజల సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకొని మునిసిపాల్ సిబ్బందితో పరిష్కరించేందుకు చైర్పర్సన్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రతి వార్డులో ప్రజల సమస్యలు తీర్చి, పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే, ప్రజల, సహకారంతో పట్టణ అభివృద్ధి చేస్తామని ఆమె పేర్కొన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడం కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అనసూయమ్మ సాయి, వార్డు కన్వీనర్ గోపాల్ వార్డ్ అధ్యక్షులు శ్రీరాములు వార్డ్ డీలర్ అజయ్ కుమార్ వడ్డే తిమ్మరాజులు వడ్డే నాగరాజులు పాలప్ప కుమార్ సునీత సరోజమ్మ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పివికెకె ఐటి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ఘనత

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఈ నెల 22, 23 తేదీల్లో గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో 28వ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ రీజినల్ మీట్ జరిగింది. ఈ రీజినల్ మీట్ లో పివికెకె ఐటీ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన విద్యార్థులు పలు విభాగాల్లో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా. పల్లె వెంకట కృష్ణ కిషోర్ మాట్లాడుతూ.. ఈ రీజినల్ మీట్ లో సుమారు వివిధ గవర్నమెంట్ మరియు ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలు పాల్గొనడం జరిగినది . అందులో నిర్వహించిన వాలీబాల్, 100%ఇ%4 రిలే 200 మీటర్స్, 400 మీటర్స్ రన్నింగ్, షాట్పుట్, చెస్ విభాగాలలో పివికెకె ఐటీ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా క్రీడలలో కూడా రాణిస్తున్నారన్నారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ బాలాజీ విద్యాసంస్థల కోశాధికారి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే



కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.యన్.యస్ వైభవ్ మాట్లాడుతూ.. విద్యార్థులు రాష్ట్రస్థాయి లో కూడా ఉత్తమ ప్రతిభ కనపరచి కళాశాలకు జిల్లా కు మంచి పేరు తిసుకురావాలని ఆకాంక్షించారు. విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా. పల్లె వెంకట కృష్ణ కిషోర్ శ్రీ బాలాజీ విద్యాసంస్థల కోశాధికారి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ టి శ్రీనివాసులురెడ్డి, యాజమాన్య ప్రతినిది కె. శ్రీకాంత్ రెడ్డి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.యన్. యస్ వైభవ్, విభాగాదిపతులు స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ యస్. దూద్ పీర్, ఫిజికల్ డైరెక్టర్ సి. ప్రసన్నకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

### రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను

# విమర్శిస్తే సహించేది లేదు

**జగన్ వద్ద తమ ఉనికిని కాపాడుకునేందుకే అవాకులు, చవాకులు మాట్లాడుతున్నావ్**

**నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం మానుకో**

**గత వైకాపాలనలో తమ కుమారుడు ప్రణయ్ రెడ్డి అవినీతి చర్యలు మరిచిపోయారా**

**సీఐ మహానంది, పోలీసుల పట్ల దురుసుగా మాట్లాడడం నీకు తగునా**

**మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి తీరుపట్ల మండిపడిన తెదేపా నాయకులు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను విమర్శించే స్థాయి నీకు లేదని, పిచ్చి పరాకాష్టకు చేరి అవాకులు, చవాకులు మాట్లాడితే సహించేది లేదని తెదేపా నాయకులు దేవినేని పురుషోత్తం, జంగడి గోవిందు, ఏళ్ల తిమ్మప్ప, వరప్రసాద్, కెజె కుళ్లాయప్ప, నిరంజన్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి తీరుపట్ల మండిపడ్డారు. శనివారం స్థానిక తెదేపా కార్యాలయంలో పార్టీ నాయకులు విలేకరులతో మాట్లాడారు. పార్టీ మండల కార్యదర్శి జంగడి గోవిందు మాట్లాడుతూ విడపనకల్లు మండలానికి చెందిన ఒక ప్రవేట్ భూమి వివాదాన్ని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు అంటగట్టడం ఏమిటని నిలదీశారు. 2004 నుంచి 2024 వరకు నాలుగు సార్లు కేశవ్ తో ఓడిపోయిన నీకు ఆయనను విమర్శించే స్థాయి ఎక్కడని విమర్శించారు. గత పాలనలో 2019 నుంచి 2024 వరకు గాలి మరలలో ఉద్యోగాల పేరుతో మామూళ్ల వసూళ్లకు తెర తీసింది మీరు కాదా అని గుర్తు చేశారు. రియల్ ఎస్టేట్ పేరుతో కమిషన్లు వసూలు, గతంలో పలు మండలాల్లో భూదందాలకు పాల్పడిన అవినీతి చరిత్ర మీ పుత్రుడు ప్రణయ్ రెడ్డిది అన్న విషయాన్ని మరిచిపోయారా అని ఎద్దేవా చేశారు. అనవసరంగా గ్రామాల్లో కులాల మధ్య చిచ్చు పెట్టడం మానుకోవాలన్నారు. మాజీ ఎంపీపీ కేజే కుల్లాయప్ప, పార్టీ ఎస్సీ విభాగం నాయకులు వరప్రసాద్ రాష్ట్ర ఆర్థిక మంత్రి కేశవ్ నియోజకవర్గంలో ఎక్కడా లేని అభివృద్ధి పనులు చేస్తుంటే మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి జీర్ణించుకోలేక పోతున్నారని తెలిపారు. నాయకులు ఏళ్ల తిమ్మప్ప మాట్లాడుతూ జగన్ వద్ద తమ ఉనికి కాపాడుకునేందుకే మంత్రి కేశవ్ పై నిరాధార ఆరోపణలు చేస్తున్నావని, గత ఐదేళ్ల వైకాపా పాలనాలో ప్రజలకు తాగునీరు అందించలేని అసమర్థుడిగా నిలిచిపోయావని విశ్వేశ్వర్ రెడ్డి పట్ల మండిపడ్డారు. భవిష్యత్తులో మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా లేరని, మీకు పార్టీ టిక్కెట్టు రావడం కూడా అనుమానమేనని అన్నారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవినేని పురుషోత్తం మాట్లాడుతూ హంద్రీనీవా కాలువ వెడల్పు పనులకు రూ.325 కోట్ల నిధులు తీసుకొచ్చిన ఘనత మంత్రి కేశవ్ కే దక్కుతుందన్నారు. తమ ప్రభుత్వంలో నకిలీ మద్యం అమ్మి పేద ప్రజల ప్రాణాలను హరించిన ఘనత తమ అధినేత జగన్ కే దక్కుతుందని విమర్శించారు. మండల కన్వీనర్ విజయభాస్కర్, నాయకులు రేగాటి నాగరాజు మాట్లాడుతూ ఒక వెనుకబడిన కులానికి చెందిన సిఐ మహానంది పై అనవసరమైన ఆరోపణలు చేయడం మీకు తగదని, వారిని భయపడే చర్యలు మానుకోవాలని సూచించారు. ఒక ప్రైవేట్ భూవివాదం లో తలదూర్చి జనార్ధన పల్లి గ్రామంలో ఘర్షణ వాతావరణం సృష్టించింది మీరు కాదా అని నిలదీశారు. వివాదాస్పద భూమిని తమ పార్టీ నాయకుడు కొనుగోలు చేస్తే మీరు నానా యాగి చేస్తున్నారని మండిపడ్డారు. భూ వివాదంతో పయ్యావుల సోదరులకు ఎలాంటి సంబంధం లేదని గుర్తు చేశారు. వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ప్రసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు. వ్యక్తిగత సమస్యను పార్టీకి అంటగట్టడం దుర్మార్గపు చర్యగా ఎండబెట్టారు. పోలీసులను భయపెట్టే పద్ధతులు మానుకోవాలని, అనేక భూకబ్జాల అవినీతిలో తమ కుమారుడు ప్రణయ్ రెడ్డి పాత్ర ఉందన్న విషయాన్ని తమరు మరిచిపోతున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఎర్రగుంట్ల వెంకటేశులు, పెద్దకోట్ల రాజేష్, ఎం రామాంజనేయులు, నెట్టెం రాంబాబు, వేల్పుల శ్రీనివాసులు, నిమ్మల ప్రసాద్, సి. నాగేశ్వరరావు, వార్డు సభ్యులు రామాంజనేయులు, ఇంద్రావతి సుధాకర్, ఓబులేసు, రామకృష్ణ, కుమారస్వామి, మనీ చౌదరి, పల్లా నరసింహులు తదితరులు పాల్గొన్నారు

### డ్రగ్స్ రహిత శ్రీ సత్యసాయి జిల్లా కొరకు

# కృషి చేద్దాం

- మత్తు పదార్థాల అనర్థంపై విస్తృతంగా అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్
- డ్రగ్స్ సమా చారాన్ని 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియ జేయవచ్చు
- జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్



**శ్రీ సత్యసాయిజిల్లా, బ్యూరో మేజర్ న్యూస్:** డ్రగ్స్ రహిత శ్రీ సత్యసాయి జిల్లా కొరకు పాటుపడి యువతను కాపాడుకునేలా అందరూ బాధ్యతా యుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పి ఎస్. సతీష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆధ్వర్యం లో ఈగిల్ అండ్ ఎన్కార్డ్ మీటింగ్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నివారణకు తీసుకోవాల్సిన పటిష్టమైన చర్యలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లాల్లో చేపట్టిన చర్యలను పిపిటి ద్వారా ఎస్పీ సమా వేశంలో వివరించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ కొరకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. జిల్లా స్థాయిలో కూడా మాదకద్రవ్యాలను నియంత్రిం చడానికి అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలలో అవగాహన కలిగిస్తున్నా మన్నారు. ఏ వ్యక్తి అయినా చెడు అలవాట్లు, మాదకద్రవ్యాలకు బానిసైతే తన ఎదుగుదలకు తానే అడ్డుకట్టు వేసుకోవడంతో పాటు ఆర్థికంగా, మానసి కంగా, కుటుంబ బంధాలకుదూరమయ్యే అవకాశం ఉంటుందన్నారు. అటువంటి పరిస్థితి తలెత్తకుండా ఉండేందుకు విద్యార్థి దశ నుండే అవగాహన కల్పించ డానికి ప్రతి పాఠశాల, కళాశాలల్లో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. చెడు వ్యస నాలకు, చెడు స్నేహాల కు యువత దూరంగా ఉండాలని సూచించారు. భారతదేశ అభివృద్ధిలో యువత పెద్ద ఎత్తున భాగ స్వామ్యం కావాలన్నా రు. ముఖ్యంగా చిన్న చిన్న పిల్లలు టైర్ పంక్చర్ పేస్ట్, కాఫ్ సిరప్ ద్వారా మత్తుకు చేరువవుతున్నట్లు నివేదికలు తెలుపుతున్నాయన్నారు. పాఠ శాలలు, కళాశాలలో ఉపాధ్యాయులు డ్రగ్స్ వ్యతిరేకంగా సూచనలు, వీడియోలు ప్రదర్శిం చాలన్నారు. అదే విధంగా నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొనా లన్నారు.జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ మాట్లాడుతూ 2025 లో 12 కేసులలో 32 కేజీల గంజాయి సీజ్ 51 మందిని అరెస్ట్ చేశామని, 7వాహ నాలు కూడా సీజ్ చేయడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటుపడిన యువత వివిధ రకాల నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుంద న్నారు. గతంలో కూడామాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదాన్ని కూడా పెద్ద ఎత్తున ప్రచారం చేయడం జరిగింద న్నారు. ముఖ్యంగా జిల్లాలో మాదక ద్రవ్యా లకు వ్యతిరేకంగా ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. డ్రగ్స్ ఎవరైనా తీసుకుంటున్నారని తెలిస్తే 1972 టోల్ ఫ్రీ నెంబరు ఫోన్ చేయా లన్నారు. మాదక ద్రవ్యాల వ్యసనపరు లకు ప్రభుత్వ ఆసు పత్రిలో రీహాబిలిటేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన చట్టాలు చాలా కఠినతరంగా ఉంటాయని, డ్రగ్స్ బారిన పడకుండా చైతన్యం కలిగి ఉండాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పోలీసు అధికారి లక్ష్మీకాంత రెడ్డి, ఈగల్ ఎస్సై శ్రీహరి, డీఈవో కిష్టప్ప, డిఆర్డిఏ పిడి నర్సయ్య, డిఐఓ సయ్యద్ ఓలా, డిఆర్డిఏ పిడి నర్సయ్య, వైద్యశాఖ వీర కుమార్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను

## పరిశీలించిన ఎమ్మెల్యే కందికుంట

**- విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే, ఎస్టి కమిషన్ సభ్యుడు**

**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపాన ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను శనివారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సందర్శించారు. అలాగే ఎస్టీ కమిషన్ సభ్యుడు వెంకటప్ప సైతం పాఠశాల సందర్శించారు. పాఠశాలలో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను రెండు రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. కూరగాయలు, పురుగుల పట్టిన ఆహారం విద్యార్థులకు వడ్డించడంపై వెంటనే స్పందించామని, సంబంధిత కమిషన్ దృష్టికి తీసుకువెళ్లి ప్రిన్సిపాల్ పై శాఖ పరమైన చర్యలు చేపట్టారన్నారు. మా బాధ్యత అయిపోదని 29వ తేదీ లోపు పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేస్తా మన్నారు. మళ్లీ రెండు రోజుల్లో పాఠశాలను సందర్శిస్తానని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తామని, విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఉందని ఎమ్మెల్యే వివరించారు. ప్రభుత్వానికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

### కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం

# విద్యార్థినుల ప్రతిభ

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** ప్రతిభ ఉంటే పోటీలు విజయం సులువు గానే ఉంటుందని నల్లమాడ మండలం స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యనభ్యసిస్తున్న ఇంటర్ ఒకేషనల్ విద్యార్థినిలు నిరూపించారు. ఇటీవల గోరంట్ల సమీపంలో అస్త్ర ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం తరపున వివిధ ఆటల పోటీలను నిర్వహించడం జరిగిందని, అందులో భాగంగానే సత్య సాయి జిల్లా లోని వివిధ కళాశాల నుండి విద్యార్థినిలు విద్యార్థులు పాల్గొనడం జరిగింది. అయితే నిర్వాహకులు విద్యార్థిని విద్యార్థులకు అనేక రకాలు ఆటలు. పోటీలు కళాత్మక చిత్రాలను. త్రో బాల్. నృత్య పోటీలు వివిధ రకాల పోటీలను.నిర్వహించారు ఈ పోటీలలో స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలు ప్రతిభ కనబరిచి మొదట బహుమతిగా 3000వేల రూపాయలు చిత్రకళ పోటీలో మొదట బహుమతి సాధించి వెయ్యి రూపాయలు సాధించడంతో పాఠశాల ఉపాధ్యాయుని బృందం



శనివారం విద్యార్థినిలను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించి కస్తూర్బా గాంధీ కళాశాలకు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మి పీజీటీ స్వర్ణలత, ఒకేషనల్ టీచర్స్ భాగ్యలక్ష్మి, శోభారాణి, తోలేటి శోభారాణి, సింధియా, హన్నా, సుజాత, సమీల, శోభారాణి, హరిత, ప్రియా, పీఈటి చెన్నమ్మ బాయి (సరిత) సిబ్బంది ఉన్నారు.

### మురడి అంజన్నకు ప్రత్యేక పూజలు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని మురడి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఉదయం సుప్రభాత సేవతో మొదలుకుని కుంకుమార్చన,ఆకు పూజ, పుష్పాలంకరణ, వెండి కవచలంకరణ, ప్రత్యేక విశేష పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు రామాంజ నేయులు, అర్చక సమైక్యమండలి సభ్యుడు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు.. అనంతరం భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు అందించారు.





### కలెక్టర్‌చే సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శ్యాం ప్రసాద్ చేతుల మీదుగా నేటి దినపత్రిక" సూర్య" క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. శనివారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శ్యాంప్రసాద్ తో పాటు డిఐ పిఆర్ఓ పురుషోత్తం ల ద్వారా 2026 ఏడాదికి సంబంధించిన సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో ఫారుక్ తో పాటు పుట్టపర్తి, బుక్కపట్నం మండలాల పాత్రికేయులు మురళి, చలపతి, గణేష్, మాధవ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు సాగాలి

**- తహసిల్దార్ శ్రీధర్ మూర్తి**



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవిన్యూ సిబ్బంది ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తహసిల్దార్ శ్రీధర్ మూర్తి ఆదేశించారు. మండల స్థాయి లో సమస్యలు పరిష్కరించే వీలున్నప్పుడు సమస్యపై దృష్టి సారించాలన్నారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ లో సమస్యను పరిష్కరించే విధంగా అన్ని శాఖల అధికారులు గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొంటారని సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించే వీలుంటుంది కనుక అర్జీదారుడు ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ కార్యక్రమంలో అర్జీలు ఇచ్చుకోవచ్చు అన్నారు. పట్టాదారు పాస్ పుస్తకం, ఇంటి పట్టాలు, పక్కా ఇండ్ల నిర్మాణం, తదితర రెవిన్యూ సమస్యలపై, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ శాఖ, హౌసింగ్, ఉపాధి హామీ, విద్యుత్ శాఖ, పండ్ల తోటల పెంపకం, ఆర్డబ్ల్యూఎస్, ఐసీడీస్, పాడి పరిశ్రమ శాఖలకు సంబంధించిన సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు ప్రతి సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని, అర్జీలు ఏవైనా ఇక్కడే ఇచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని, మండల స్థాయిలో ఇక్కడే పరిష్కారమయ్యే సమస్యలపై కలెక్టర్ కార్యాలయానికి కానీ, ఆర్ డి ఓ కార్యాలయం కానీ వెళ్ళవలసిన అవసరం లేదని తహసిల్దార్ శ్రీధర్ మూర్తి కోరారు.

### 30 కుటుంబాలు మంత్రి సవితమ్మ సమక్షంలో

# టిడిపిలో చేరిక

**పరిగి మేజర్ న్యూస్ ;** శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం శీగిపల్లి గ్రామానికి చెందిన ప్రజలు శనివారం అభివృద్ధి సంక్షేమంతో పాటు ప్రజా సమస్యలను మంత్రి సవితమ్మ పరిష్కరిస్తున్న విధానానికి ఆకర్షితులై 30 కుటుంబాలకు చెందిన తాము పార్టీలో చేరామన్నారు..నియోజకవర్గం యొక్క ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నారని, ఇప్పటివరకు ఎక్కడ మచ్చలేని నాయకురాలుగా ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకుంటున్న మంత్రి సవితమ్మ పాలన మెచ్చి, అనునిత్యం నియోజకవర్గ ప్రజల సంక్షేమాన్ని పర్యవేక్షిస్తూ ఎక్కడ అవినీతికి, భూకబ్జాలకు, దందాలకు, రౌడీయిజానికి తావు లేకుండా నియోజకవర్గ ప్రజల క్షేమమే తన క్షేమమని ముందుకు వెళ్తున్న సవితమ్మ నాయకత్వాన్ని బలపరుస్తూ టిడిపి పార్టీలోకి చేరుతున్నామన్నారు.



# ఘనంగా హరీష్ బాబు జన్మదిన వేడుకలు

**- పలువురు గజమాలలతో సత్కారం**

శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయ ఇన్చార్జి హరీష్ బాబు జన్మదిన వేడుకలు నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్య ఘనంగా నిర్వహించారు. ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో, ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో, దిమ్మిల సెంటర్లో, కాలేజ్ సర్కిల్లో శనివారం ఈ వేడుకలు కార్యకర్తల మధ్య నిర్వహించారు. ముందుగా ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దిమ్మిల సెంటర్, కాలేజ్ సర్కిల్ ప్రాంతాల్లో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని హరీష్ బాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. హరీష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో రోగులకు, వారి సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మూడవ వార్డులో కూడా పేదలు, నిరుపేదలకు అన్నదానం చేసి మానవీయ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన హరీష్ బాబు పార్టీ కార్యకర్తల ప్రేమ, ప్రజల



ఆశీర్వాదాలే నా బలం. భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో ధర్మవరం అభివృద్ధికి, ప్రజల సేవకు అంకితభావంతో పనిచేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతుకుంట అంగజాల రాజశేఖర్ (రాజు) తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ బాబు జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహించిన బీజేపీ నాయకులు

బత్తలపల్లి మేజర్ న్యూస్: బత్తలపల్లి మండలం, మాల్యవంతం గ్రామ సమీపంలో ఉన్న కాశినాయన ఆశ్రమంలో, వెంకట చౌదరి ఆధ్వర్యంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. హరీష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆశ్రమ ప్రాంగణంలో ఉచిత దుప్పట్ల పంపిణీ కార్యక్రమం మరియు అన్నదాన కార్యక్రమాన్ని



ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న సాధువులు, నిరాశ్రయులు మరియు పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి, భోజన వసతి కల్పించారు. ఈ సేవా కార్యక్రమం పట్ల హాజరైన వారు హర్షం వ్యక్తం చేస్తూ నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా వెంకట చౌదరి మాట్లాడుతూ, హరీష్ బాబు ఎల్లప్పుడూ ప్రజాసేవనే పరమావధిగా భావించి పనిచేస్తున్న నాయకుడు. ఆయన జన్మదినాన్ని సేవా కార్యక్రమాల రూపంలో జరుపుకోవడం ఎంతో సార్థకమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి మండల అధ్యక్షులు ఆకులేటి భాస్కర్, బీజేపీ సీనియర్ నాయకులు కోటి బాబు, ఆకులటి వీరనారప్ప, కావేటి మల్లికార్జునరావు, రామకృష్ణ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఆశ్రమ నిర్వాహకులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వేమారెడ్డి విగ్రహ ప్రతిష్టకు
# రూ.5లక్షలు విరాళం

గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పట్టణం ఏర్పాటు చేస్తున్న వేమారెడ్డి విగ్రహ ప్రతిష్టపనకు ఎన్ ఆర్ ఐ కొట్లో శేషాద్రి రెడ్డి రూ.5,00,166లు అంద జేశారు. బుడిదగడ్డపల్లి గ్రామానికి శేషద్రి రెడ్డి తండ్రి కీర్తిశేషులు కోట్లో జయచంద్రారెడ్డి జ్ఞాపకార్థం యోగి



వేమారెడ్డి విగ్రహ ప్రతిష్టాపన కోసం తల్లి ఓబుళమ్మ, చేతుల మీదుగా రూ.5,00,116లు విరాళం అందించారు నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు గోరంట్ల రెడ్డి ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బుదిలి వేణుగోపాల్ రెడ్డి, అశ్వర్థ రెడ్డి, మధుసుధన్ రెడ్డి, నాగభూషన్ రెడ్డి, శంకర్ రెడ్డి, వీరన్నారాయణరెడ్డి, ఓబుళరెడ్డి, వెంకట రంగారెడ్డి, సమరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 23వ వార్డ్ లో వీధిలైట్లు ఏర్పాటు..

**-శ్రీరామ్ ఆదేశాల మేరకు వీధిలైట్లు ఏర్పాటు.**

**-వార్డ్ ఇంచార్జ్ అద్ర మహేష్.**

ధర్మవరం మేజర్ న్యూస్: పట్టణంలోని 23 వ వార్డులో ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు రంగా థియేటర్ వెనుక భాగంలో బ్రహ్మంగారి గుడి వెనక వీధిలైట్లు లేక రాత్రి వేళల్లో దగ్గరలోని చెరువులో నుండి పాములు, కప్పలు రావడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకు వెళ్లడంతో మునిసిపల్ సిబ్బందితో మాట్లాడి వార్డ్ ఇంచార్జ్ అద్ర మహేష్ ఆధ్వర్యంలో కొత్త



వీధిలైట్లు ఏర్పాటు చేశారు. ఇక్కడి ప్రజల సమస్యలు తీరడంతో పరిటాల శ్రీరామ్ కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.10లక్షలతో
# సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలంలోని గౌనివారిపల్లి గ్రామంలో ఎన్ ఆర్ ఈజీఎస్ పథకం క్రింద 10లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి టిడిపి నాయకులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి సవితమ్మ సారద్యం మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో రోడ్లు పనులు ప్రారంభించిన గ్రామాభివృదికి అన్ని విధాలా కూటమి ప్రభుత్వం పాటు పడుతుందని మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి జిల్లా కార్యదర్శి నరేష్ లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరోజ నాగే నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, టీడీపీ మండల యువ నాయకుడు, కాంట్రాక్టర్ నిమ్మల శ్రీధర్ గోరంట్ల, మాజీ సింగిల్ విండో అద్యక్షుడు ఉత్తమరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు రవి, మోహన్, గౌనివారిపల్లి బెల్లాల్ చెరువు చంద్ర, సింగిల్ విండో అధ్యక్షుడు పాలసముద్రం, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ తిరుపాల్, నాగబుషణ, క్లస్టర్ ఇంచార్జ్ రోహిత్, రాఘవేంద్ర, కురబ మహేంద్ర, మామిడికాయల హరి, గంగంపల్లి సుబాహన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధికార ప్రతినిధి గా బీబీ ఎంపిక పట్ల హర్షం

శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: సత్య సాయి జిల్లా హిందూపురం పార్లమెంటు జిల్లా అధికార ప్రతినిధిగా ముత్తుకూరు బీబీ నీ తెలుగుదేశం పార్టీ ప్రకటించింది. ఈమె ఎంపిక పట్ల పలువురు అభినందనలతో



ముంచెత్తారు. తెలుగుదేశం పార్టీ నాయకులు,బొట్టు క్రిష్ణ, పూజ మొబైల్ సాయి, సన్నా ఈరప్ప, జింకలా రాజన్న శనివారం ముత్తుకూరు బీబీని కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని వారు పేర్కొన్నారు.

## శ్రీ రాఘవేంద్ర పాఠశాల
# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



చెన్నై కొత్తపల్లి:(మేజర్ న్యూస్ స్థానిక చెన్నై కొత్తపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ప్రసన్నకుమార్ నాయుడు హాజరై, పాఠశాల కరస్పాండెంట్ విజయకుమార్ తో కలిసి క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ప్రసన్నకుమార్ నాయుడు మాట్లాడుతూ.. విద్యార్థులు సమయపాలన పాటిస్తూ, లక్ష్యంతో చదవాలని సూచించారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారిలో సృజనాత్మకతను వెలికితీసేలా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. పాఠశాల కరస్పాండెంట్ విజయకుమార్ మాట్లాడుతూ.. తమ పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన అందిస్తున్నామని తెలిపారు. ప్రతి ఏటా వినూత్నంగా క్యాలెండర్ రూపొందించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు అందుబాటులో ఉంచుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెదేపా పార్లమెంట్ కార్యదర్శిని
# సత్కరించిన తెలుగు తమ్ముళ్లు ..!

ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ ధర్మవరం మండలం పోతుకుంట గ్రామానికి చెందిన తలారి వెంకటలక్ష్మి ని ఇటీవల హిందూపూర్ పార్లమెంట్ కార్యదర్శిగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే మండల పరిధిలోని టిడిపి యువ నేతలు శనివారం ఆమె స్వగృహానికి వెళ్లి శాలవా తో సత్కరించి బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వెంకటలక్ష్మి మాట్లాడుతూ తెదేపా నాయకులు నన్ను గుర్తించి ఈ పదవిని కట్ట పెట్టినందుకు గర్వపడుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో



మల్లేనిపల్లి చంద్రశేఖర్, యూనిట్ ఇంచార్జ్ రామాంజనేయులు. తెలుగు యువత రూరల్ అధ్యక్షుడు చిరంజీవి. టీ ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షుడు చిట్రా అశోక్. పాల్గొన్నారు.

# తాడిమర్రి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

**తాడిమర్రి మేజర్ న్యూస్ :-** జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ శనివారం తాడిమర్రి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఎస్పీ, స్టేషన్‌లో నిర్వహిస్తున్న పలు రికార్డులు, కేసుల నమోదు విధానం, విచారణ పురోగతిని సవివరంగా పరిశీలించారు. ముఖ్యంగా రౌడీ షీటర్లు, అనుమానిత వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పై కృష్ణవేణి మాట్లాడుతూ, గ్రామాల్లో శాంతిభద్రతలు పటిష్టంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని



తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపడతామని వెల్లడించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**గుత్తి, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా సరిహద్దుల్లోని ఉబిచర్ల గ్రామ సమయంలో 44 జాతీయ రహదారిపై శనివారం కారు ఆటోను ఢీకొన్న సంఘటనలో నవీన్ 35 రాజేష్ 30 ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు మిడతూరు గ్రామానికి చెందిన నవీన్, రాజేష్ నంద్యాల జిల్లా ప్యాపిలి నుంచి ఆటోలో మిడుతూరుకు వస్తుండగా



అనంతపురం వైపు వస్తున్న కారు అతివేగంగా వెనుక భాగం నుంచి ఢీకొనడంతో నవీన్ అక్కడికక్కడే మృతి చెందాడు తీవ్రంగా గాయపడిన సురేష్ ను గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు వైద్య పైసలు నిర్వహించి చికిత్స నిమిత్తం అనంతపురం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన కారును స్వాధీనం చేసుకొని ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశామన్నారు.





## శ్రీ అయ్యప్ప స్వామి మండల పూజ అన్నదానంకు లక్ష రూపాయలు వితరణ

### లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రమానంద స్వామి

**హిందూపురం మేజర్ న్యూస్:-** స్థానిక పట్టణంలో బెంగళూరు రోడ్డు వద్ద ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయానికి వివిధ రకాల పూలతో అలంకరణ చేసి, శనివారం తెల్లవారుజామున గణపతి పూజ, గణపతి హోమం, నవగ్రహ హోమం, మహా కుంభాభిషేకం, పూర్ణాహుతి, అలంకరణ సేవ, మహా మంగళ హారతి ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ చైర్ పర్సన్ అన్నదాన కమిటీ అధ్యక్షుడు డి.ఈ. రమేష్ కుమార్ మాట్లాడుతూ లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రమానంద స్వామి అన్నదానం కోసంలక్ష రూపాయలు వితరణ చేసినారని పేర్కొన్నారు. అదేవిధంగా శ్రీ అయ్యప్ప స్వామి వారి కరుణా కటాక్షాలు చల్లని దీవెనలు ఎల్లవేళలా పుర ప్రజల పైన ఉండాలని ఆయు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో మెలగాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ మాట్లాడుతూ ఇలాంటి దేవత కార్యక్రమాలకు నేను చేయడం పూర్వజన్మ సుకృతమని, నా తల్లిదండ్రుల ఆశీస్సులు దైవానుగ్రహం ఉంటే నా జీవితాంతం ఇలాంటి దైవ కార్యక్రమాలు,సేవా కార్యక్రమాలు మరెన్నో చేయడానికి ఎల్లవేళలా ముందు ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నంబూరి శంకర్, గురుస్వామి రవి ఠాగూర్, రాష్ట్ర రోడ్లు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్ర మోహన్ యాదవ్, జనసేన నాయకులు నిమ్మకాయల రాము, టీడీపీ నాయకులు దుర్గా నాని, ఎన్.బి.కె రాజు, భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**గార్లదిన్నె మేజర్ న్యూస్** కోరిన కోర్కెలు తీర్చే భక్తుల ఇల వేల్పుగా విరాజిల్లు తున్న ముత్యాలమ్మ తల్లికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగా రాజు వేకువ జామున అమ్మవారిని ప్రత్యేక ఆలంకరణ చేశారు. పలు గ్రామాల నుంచి భక్తు లు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వా మివారిని దర్శించుకున్నారు. కోర్కెలు నెరవేరిన భక్తులు స్వామివారికి మొక్కులు నెరవేర్చారు.

## మర్యాదపూర్వకంగా కేంద్రమంత్రిని కలిసిన జనసేన అధికార ప్రతినిధి



**హిందూపురం మేజర్ న్యూస్:-** హిందూపురం పట్టణానికి వందే భారతి ఎక్స్ప్రెస్ స్టాపింగ్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్నను హిందూపురం జనసేన అధికార ప్రతినిధి నిమ్మకాయల రాము మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బందే భారత్ ఎక్స్ప్రెస్ హిందూపురంలో స్టాపింగ్ ఇచ్చేందుకు సహకరించిన మంత్రి సోమన్నకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా హిందూపురంలో రైళ్ల రద్దీ అధికంగా ఉంటుందని, వయోవృద్ధులకు అవసరమైన లిఫ్టును త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. హిందూపురం రైల్వే స్టేషన్ ను మరింత అభివృద్ధి పరచాలని మంత్రిని కోరినట్లు నిమ్మకాయల రాము తెలిపారు.

## ఏ వర్గాన్ని కించపరచాలన్న ఆలోచన మాకు ఎప్పుడూ ఉండదు

- అందరి పండుగల్లో భాగస్వామ్యం పంచుకునే మనస్వతం కలిగిన వాళ్ళం
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట



**కదిరి, మేజర్ న్యూస్ :** ఒక వర్గాన్ని కించపరచాలన్న ఆలోచన మాకు ఎప్పుడూ ఉండదని, రాజకీయం చేయాలని ఆలోచన కూడా మాకు లేదని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ కదిరి నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్లకు పోలీస్ వాహనాలు సమకూర్చడం జరిగిందని, చాలా మంది దాతల సహకారంతో సి ఎస్ ఆర్ నిధులతో పాటు, కొంతమంది దాతల సహాయ సహకారాలతో సమకూర్చడం జరిగిందన్నారు.వాహనాలను పోలీస్ శాఖకు అప్పగించే సందర్భంలో పట్టణంలోని లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ ఆవరణలో గుడి బయట సర్వమత ప్రార్థనలు చేయించి అప్పజప్పాలన్న ఆలోచనతోనే కార్యక్రమం చేశామని, ఇది ఒక ధార్మిక సంస్థను నొప్పించాలని ఉద్దేశంతో చేయలేదని, ఏ ధర్మానికి వ్యతిరేకంగా ప్రవర్తించాలని ఆలోచనతో మేము చేయలేదని, ఊరి కోసం, కదిరి నియోజకవర్గం కోసం సమకూరుస్తున్ననటువంటి వాహనాలని తెలిపారు. అన్ని మత ప్రచారం చేయాలని గాని, అన్యమత ప్రచారం ఎక్కడ జరగలేదని గుడి ఆవరణలో ఏకమైన టువంటి కార్యక్రమాలు జరగలేదన్నారు. తాను, ఎస్పీ,అడిషనల్ ఎస్పీ, ఈవో గుడిలోకి వెళ్లి పూజలు చేసుకొనిరావడం జరిగిందన్నారు. ఒక మంచి ఆలోచనతో చేసినటువంటి కార్యక్రమాలను మీరు అపార్థం చేసుకోవద్దని ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గంలో ఎప్పుడు కూడా ఎవరి పండుగ జరిగిన అందరి పండగల్లో భాగస్వామ్యం పంచుకున్నటువంటి మనసు కలిగిన వాళ్ళమన్నారు. ప్రత్యేకించి వినాయక చవితి కావచ్చు, లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలు కావచ్చు సంతోషంగా భాగస్వామ్యం పంచుకున్నటువంటి వ్యక్తులమన్నారు. ఇప్పుడేమి ఎన్నికలు లేవని, ఎన్నికల కోసం చేసింది కాదు, కాబట్టి నొప్పిపడి కొంతమంది ఈ మధ్య కాలంలో సోషల్ మీడియా వేదికగా చేస్తున్నటువంటి ఆలోచనలు గాని, వ్యాఖ్యానాలకు గాని ముగింపు పలకాలన్న ఉద్దేశంతో మాట్లాడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎవరిని నొప్పించే పరిస్థితి కానీ, కించపరిచే పరిస్థితి కానీ, ఏ ఒక మతాన్ని, ధర్మాన్ని తప్పుగా చూపించే ప్రయత్నంగానీ, బావోద్వేగాలు రెచ్చగొట్టే టువంటి ఆలోచన మాకులేదని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నామన్నారు. భవిష్యత్తులో పునరావృతం కాకుండా అందరూ సంతోషంగా కలిసిమెలిసి విధానం లో బ్రతుకుతామన్నారు. సమావేశం లో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

### వేమన సమాధి వద్ద పాడుతా తీయగా కార్యక్రమం నిర్వహిస్తాం ఎమ్మెల్యే కందికుంట

యోగివేమన జయంతిని రాష్ట్ర పండుగ ఆచరిస్తున్నామని ప్రభుత్వం నిర్ణయం కూడానని.. పాడుతా తీయగా కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్వాహకులు వచ్చా రని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. వేమన జయంతిని రాష్ట్ర పండుగ జనవరి 19న జరుపుకోవడం జరుగుతుందని, అంతకుముందే జనవరి 16 లేదా 17 తేదీల్లో ప్రతిపాదనలతో తన వద్దకు నిర్వాహకులు వచ్చారని, ఈ విషయం పై కలెక్టర్ సైతం చర్చించడం జరిగిందని, కలెక్టర్ సైతం ఉత్సాహంగా ఉన్నట్లు తెలిపారు. తన వద్దకు రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు కూడా వచ్చిమాట్లాడారని పాడుతా తీయగా కార్యక్రమాన్ని వేమన సమాధి వద్దనే నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యంగా టూరిజం ప్రమోట్ చేయాలన్న ఆలోచన తో తాను, రాష్ట్ర ప్రభుత్వం ఉన్నామని పేర్కొన్నారు. ఒకటి రెండు రోజుల్లో తేదీలను ప్రకటిస్తామని, ప్రముఖులను కూడా ఆహ్వానిస్తామని తెలిపారు.

## ముదిగుబ్బలో ఎక్స్ప్రెస్ రైళ్లు ఆపాలని వినతి



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** ముదిగుబ్బలో ఎక్స్ప్రెస్ ట్రైన్ ఆపాలని భారతీయ జనతా పార్టీ సత్య సాయి జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్య క్షుడు సోమల ప్రకాష్ నాయుడు హిందూ పురం కి కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న కు వందే భారత్ రైలు జెండా ఊపి ప్రారంభించడానికి విచ్చేయుచున్న సందర్భంగా ముదిగుబ్బలో ఎక్స్ప్రెస్ రైలు ఆపాలని అదేవిధంగా ముదిగుబ్బ టు పుట్టపర్తి రైల్వే గేట్ 25 నంబర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది భారతీయ జనతా పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్య క్షుడు సోమల ప్రకాష్ నాయుడు టిడిపి రాష్ట్ర రైతు కార్యదర్శి రమేష్ బాబు, వేలూరు సూర్య నారాయణ, నల్లని వెంకటనారాయణ, అన్నమనేని రమణ, దమ్మిడి నర్సింలు కిసాన్, మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ పీవీ శివకుమార్, పసుపులేటి వెంకటేష్, జనగాం నాగభూషణ ఆర్వేట్ గంగులప్ప, దేశ నారాయణ, నారాయణ, నాయకులు పాల్గొన్నారు.

## గర్భంలో మృతి చెందిన ఆవుదూడను బయటకు తీసిన పశు వైద్యులు

**గార్లదిన్నె మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని రైతు రాజు కు చెందిన ఆవు ఈనడానికి కష్టముగా ఉంటే రాత్రి సమయంలో సమాచారం అందుకున్న వెంటనే వైద్య బృందం అక్కడికి చేరుకుని సిజరిన్ ఆపరేషన్ నిర్వహించారు . పశువైద్యాధికారులు ఏడి పద్మనాభం మండల పశువైద్యాధికారి రమేష్ అవును పరిశీలించిన తరువాత సిజేరియన్ ఆపరేషన్ చేసిగర్భములో చనిపోయిన ఆవు దూడను బయటికి తీయడం జరిగింది. ఆవుకు సెలైన్ బాటిల్స్ పెట్టి, యాంటీబయాటిక్స్, పెయిన్ కిల్లర్స్ ఇవ్వడం జరిగింది అన్నారు. ఆపరేషన్ తరువత ఆవు క్షేమంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సలకం చెరువు పశువైద్యాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, పశువైద్య సిబ్బంది శివ, శ్రీరాములు, ప్రవీణ్, జంబన్న బాబు తదితరులు పాల్గొన్నారు.




## క్యాలెండర్ ఆవిష్కరణ

**లేపాక్షి మేజర్ న్యూస్ :-** ఏఎస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కి సంబంధించిన క్యాలెండర్ ను శనివారం నాడు ఆవిష్కరించడం జరిగింది మండల పరిధిలోగల కొండూరు గ్రామంలో గల ప్రవేట్ పాఠశాల నందు ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ సిద్ధార్థ పాల్గొన్నారు , గ్రామాల్లో విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని ఎడ్యుకేషనల్ సొసైటీ వారికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపకులు అలీ సాహెబ్, కరస్పాండెంట్ సాఫియా, గ్రామస్తులు ప్రసాద్, సోము, సిద్ధ లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## పెనకచర్ల డ్యాం నుండి నీటిని సమృద్ధిగా వదలాలి



**గార్లదిన్నె మేజర్ న్యూస్** సింగనమల నియోజకవర్గ అసెంబ్లీ మాజీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్మీట్ నిర్వహించడం జరిగినది. విషయము గార్లదిన్నె మండలంలో ఉన్నటువంటి పేనకచర్ల డ్యాం నుండి నీటిని సమృద్ధిగా వదిలి, సుబ్బరాయుడు సాగర్ నింపి , పుట్లూరు మండలంలోని కోమటికుంట్ల గరిచింతలపల్లి,పుట్లూరు లో ఉన్నటువంటి చెరువులను నింపవలసిందిగా మరియు పుట్లూరు, నార్పల, యల్లనూరు, శింగనమల, బుక్కరాయసముద్రం మరియు గార్లదిన్నె మండల కేంద్రాలలో కనీసం ఒక డిగ్రీ కళాశాల మరియు ఒక బీ.టెక్ (ఇంజనీరింగ్) కళాశాల స్థాపించడానికి అవసరమైన నిర్మాణం మరియు అనుమతుల కోసం మీరు (ఎమ్మెల్యే గారు) తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత విద్యా శాఖ మరియు అనుబంధ సంస్థల స్థాయిలో తీవ్రమైన కృషి చేయాలని ఈ ఆరు మండలాలు సుదూర గ్రామీణ ప్రాంతాలలో ఉండి, విద్యా మౌలిక సదుపాయాలలో చాలా వెనుకబడి ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితిలో, ఇక్కడి మెరిట్ కలిగిన విద్యార్థులు ఉన్నత విద్య (డిగ్రీ మరియు ఇంజనీరింగ్) కోసం అనంతపురం నగరం లేదా అంతకు దూరంగా ఉన్న తిరుపతి, బెంగళూరు వంటి నగరాలపై ఆధారపడుతున్నారు.సాధారణ రైతు, శ్రామిక కుటుంబాలకు దూరపు నగరాల్లో చదువుకోవడం చాలా ఖరీదైన విషయంకళాశాలలు ఉంటే, ఆ నిర్మాణం, నిర్వహణలో ప్రతి మండల కేంద్రానికి డిగ్రీ & బీ.టెక్ కళాశాలలు ఎందుకు అవసరమో వివరించే విస్తృతమైన ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయించడం. రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో ఈ ప్రాజెక్టుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేయడం. ఇందుకు గవర్నమెంట్ ఆర్డర్ జారీ చేయించడానికి కృషి చేసి, కళాశాలల నిర్మాణానికి అనువైన, సరియైన స్థలం ప్రతి మండల కేంద్రంలో గుర్తించబడాలని ఎంఎల్ఏ బండారు శ్రావణి శ్రీ గారికి బిజెపి నాయకులు పత్రిక ముఖంగా వినతి ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామ్మోహన్, గురజాల రాజశేఖర్, కే. మధుసూదన్ రెడ్డి, ఏం ఉత్తం రెడ్డి పాల్గొన్నారు.

# రూ.30 కోట్లతో సీసీ, తారు రోడ్ల నిర్మాణం

**బిసిసి రోడ్డు పనులకు భూమి పూజ చేసిన కాలవ శ్రీనివాసులు.**

రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ రాయదుర్గం నియోజకవర్గం లో ఏడాదిన్నర కాలంలో రూ.30 కోట్ల నరేగా నిధులతో సిసి,తారు రోడ్లు నిర్మించినట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం మండల పరిధిలో రామకృష్ణ వృద్ధాశ్రమంలో శనివారం ఆయన సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పల్లె పండగ పేరుతో పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గత ఏడాది సంక్రాంతి సందర్భంగా పెద్ద ఎత్తున సిసి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలోనే రూ.18.85 కోట్ల పనులను చేపట్టడం జరిగిందనీ, పల్లె పండుగ 2 పేరుతో మరో రూ.8.35కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టమన్నారు. తాజాగా రూ.2.70 కోట్ల ఖర్చు చేసే సిమెంటు రోడ్ల నిర్మాణానికి ఈరోజు భూమి పూజ చేసామన్నారు. వివిధ గ్రామాల్లో చేపడుతున్న 74 పనులను ఈరోజు రాయదుర్గం రూరల్ మండలంలో భూమి పూజ చేశామని తెలియజేశారు. మొత్తం మీద ఏడాదిన్నర కాలంలో రూ.30 కోట్ల సిసి, తారు రోడ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం కింద మాత్రమే చేపట్టినట్లు వివరించారు. చంద్రబాబు ఆశీస్సుల తో రానున్న మూడున్నర సంవత్సరాల



కాలంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్ర మాలకు నిధులు తీసుకొచ్చి రాయదుర్గం నియోజకవర్గం ముందుకు నడిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కురుబ హనుమంతు, వాల్మీకి సిద్దప్ప, కాటా వెంకటేశులు, సోము,రాజశేఖర్, వన్నూరుస్వామి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# హిందూపురంలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు స్టాప్

**జెండా ఊపి ప్రారంభించిన రైల్వే సహాయ మంత్రి సోమన్న**

హిందూపురం మేజర్ న్యూస్ :- రైల్వే అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు కేటాయించిందని రైల్వే సహాయ శాఖ మంత్రి సోమన్న పేర్కొన్నారు. ప్రయాణికుల సౌకర్యం పెంచేందుకు హిందూపురం రైల్వే స్టేషన్‌లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ఆపడానికి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శనివారం కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్న, హిందూపురం పార్లమెంటు సభ్యుడు బి.కె. పార్థసారధి ఈ రైలును జెండా ఊపి ప్రారంభించారు.కాచిగూడ – యశ్వంత్ పుర మధ్య నడిచే ఈ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఇక పై హిందూపురం స్టేషన్‌లో ఆగుతుంది. ఏపీలో తిరుపతి, రేణిగుంట, హిందూపురం, పుట్టపర్తి తదితర ప్రధాన పట్టణాల్లో రైల్వే స్టేషన్ల అభివృద్ధికి కోట్లాది రూపాయలు అందించనున్నామని, పనులు ఊపందుకున్నాయని సోమన్న తెలిపారు.ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడిన సోమన్న, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పార్లమెంటు సభ్యులు బి.కె. పార్థసారథి, అంబిక లక్ష్మీనారాయణ



కోరిక మేరకు హిందూపురంలో ఈ స్టాప్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. త్వరలో హిందూపురం నుంచి దూర ప్రాంతాలకు వెళ్లేలా రైళ్లు ఏర్పాటు చేస్తామనీ ప్రయాణికుల సౌకర్యం మరింత మెరుగుపరుస్తాము అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అడవికి నిప్పు పెడితే కఠిన శిక్షలు తప్పవు

**జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలోని అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు సమిష్టి చర్యలు తీసుకోవాలని, అడవికి నిప్పు పెడితే కఠిన శిక్షలు తప్పవని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం జిల్లా అటవీ శాఖ అధికారి చక్రపాణి ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా అటవీ పరిరక్షణ సమన్వయ సమావేశం నిర్వహించారు. అడవుల్లో అగ్ని ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూలంకషంగా చర్చించారు.అడవిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా అటవీ శాఖతో పాటు రెవెన్యూ, పంచాయతీ, డ్వామా తదితర శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అడవికి నిప్పు పెట్టే వ్యక్తులపై ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టం-1967 ప్రకారం కేసులు నమోదు చేసి, కనీసం మూడు నెలల జైలు శిక్ష విధించేలా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు అటవీ శాఖ నిర్వహించే చైతన్య కార్యక్రమాల్లో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని కలెక్టర్ కోరారు.

సమావేశంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని అడవుల పరిరక్షణకు డ్రోన్ కెమెరా నిఘాను ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. వన్యప్రాణులు-మనుషుల మధ్య సంఘర్షణను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన "హనుమాన్ ఫౌండేషన్"పై సమావేశంలో చర్చించారు. ఈ ఫౌండేషన్‌లో భాగంగా పెనుకొండ కేంద్రంగా ఒక రాపిడ్ రెస్పాన్స్ అండ్ రెస్క్యూ టీమ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో అటవీ శాఖ సిబ్బందితో పాటు ఆసక్తి ఉన్న స్థానిక యువత స్వచ్ఛందంగా పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న యువత స్థానిక అటవీ శాఖ అధికారులను సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని సూచించారు.అంతకుముందుగా జిల్లాలో అడవుల పరిరక్షణపై తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా అటవీ శాఖ అధికారి టి. చక్రపాణి సమావేశంలో వివరించారు.జిల్లాలో అడవుల పరిరక్షణ పై ముద్రించిన ప్రచార పోస్టర్లను అధికారులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో కలిసి కలెక్టర్, ఎస్పీ ఆవిష్కరించారు.

# రైల్వే కారుణ్యనియామకాలలో జరిగే మోసాలపై అప్రమత్తంగా ఉండాలి..

**-బాధితులకు డిఆర్ఎం సి ఎస్ గుప్తా ఉద్బోధ..**



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: రైల్వే కారుణ్య నియామకాలలో మోసకారుల మాటలునమ్మి, నిత్యంజరిగే మోసపూరిత అంశాలు, అసంబద్ధ హామీలపట్ల, ప్రలోభాలకు లోనుకాకుండా అప్రమత్తంగా ఉండాలని డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా ఉద్బోధించారు.దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ కేంద్రంలోని నూతన సమావేశ మందిరంలో శనివారం కారుణ్య నియామకాలపై క్షేత్రస్థాయిలో ప్రత్యేకంగా అదాలత్ నిర్వహించారు. కారుణ్య నియామకాలపై నిర్వహించిన ఈప్రజా కేంద్రీకృతమైన విన్నూత్న అదాలత్ విశేష ఆకర్షణగా నిలిచింది.రైల్వే డివిజన్ లో పితృసమానమైన డి ఆర్ ఎం గుప్తా నిర్వహించిన అదాలత్ లో 21 కేసులకు సంబంధించిన బాధితకుటుంబాలు పాల్గొన్నాయి. బాధిత కుటుంబాలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ...రైల్వే పాలన పరంగా అవసరమైన పూర్తి సహాయసహకారాలు అందిస్తామని నిరాశ నిస్పృహలకు గురైన బాధితులకు ఆయన భరోసా ఇచ్చారు.కారుణ్య నియామకాల ప్రక్రియలో అనుసరించాల్సిన విధానాల గురించి కుటుంబ సభ్యులకు విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంద్వారా రైల్వే పరిపాలన యొక్క పారదర్శకత, మానవీయ దృక్పథం, బాధిత కుటుంబాలకు సకాలంలో న్యాయం అందించాలన్న తపన, తాపత్రయం, నిబద్ధత స్పష్టంగా ప్రతిబింబించింది. ఈ సి జి అదాలత్ లో డిపిఒ హెచ్ఎల్ఎన్ ప్రసాద్, చీఫ్ ఆఫీసు సూపరింటెండెంట్ మాబు, పలువురు వెల్ఫేర్ ఇన్స్ స్పెక్టర్ లు పాల్గొన్నారు.

# చైన్ స్నాచర్ల గ్యాంగ్ గుట్టు రట్టు

**రూ.70 లక్షల బంగారం,వెండి స్వాధీనం**
**ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలు అరెస్ట్.**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.అనంతపురం జిల్లాలో వరుస చైన్ స్నాచింగ్‌లు, బ్యాగ్ లిఫ్టింగ్‌లు, హౌస్ బ్రేకింగ్‌లకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాకు పోలీసులు గట్టి షాక్ ఇచ్చారు. సుమారు రూ.70 లక్షల విలువైన 400 గ్రాముల బంగారు ఆభరణాలు (40 తులాలు), 7 కిలోల వెండి, రూ.1 లక్ష నగదు, ద్విచక్ర వాహనంను స్వాధీనం చేసుకుని ఇద్దరు దొంగలను అరెస్టు చేశారు.శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ, జగదీష్, ఈ వివరాలను వెల్లడించారు. అనంతపురం సీసీఎస్ పోలీసులతో కలిసి 3 టౌన్ పోలీసులు ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు.

**అరెస్టైన నిందితులు**

యాదవల్లి మంజు (25), పిచ్చుగుంట్ల రామదాసు (24) ,ఇద్దరూ కర్నాటక రాష్ట్రం బళ్లారి జిల్లాకు చెందినవారని పోలీసులు తెలిపారు.మద్యం, క్రికెట్ బెట్టింగ్, పేకాట వంటి వ్యసనాలకు బానిసలై అప్పుల పాలైన ఈ యువకులు సులువుగా డబ్బు సంపాదించాలనే ఆశతో నేరబాట పట్టారని పోలీసుల విచారణలో వెల్లడైంది.పగలు రెక్కీ నిర్వహించి తాళం వేసిన ఇళ్లను గుర్తించి, రాత్రివేళ తాళాలు పగులగొట్టి ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, నగదును దోచుకునేవారని పోలీసులు తెలిపారు. దొంగిలించిన బంగారాన్ని విక్రయించి వచ్చిన డబ్బును మళ్లీ వ్యసనాలకు వినియోగించేవారని




వెల్లడించారు.గత నాలుగేళ్లుగా అనంతపురం, తాడిపత్రి, గుత్తి, కసాపురం, డి.హీరేహల్, బుక్కరాయసముద్రంతో పాటు కర్నాటక రాష్ట్రం బళ్లారి, ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా పరిధిలోనూ నేరాలకు పాల్పడినట్లు తేలింది. ఇప్పటికే వీరిపై బళ్లారి, గుంటూరు జిల్లాల్లో 6 పాత కేసులు ఉన్నాయని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం అనంతపురం జిల్లాలో 9 కేసులు ఛేదించామని పేర్కొన్నారు. చైన్ స్నాచర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిన అనంతపురం అర్బన్ డీఎస్పీ వి. శ్రీనివాసరావు, సీసీఎస్ ఇన్స్పెక్టర్లు, 3 టౌన్ పోలీసుల సమన్వయంతో ఈ అరెస్టులు సాధ్యమయ్యాయని ఎస్పీ వివరించారు. ఈ కేసును ఛేదించిన పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ రివార్డులతో అభినందించారు.

# పార్టీ పదవుల ఎంపికపై తమ్ముళ్లు అసంతృప్తి

**సోషల్ మీడియా వేదికగా విమర్శల వెల్లువ**

గోరంట్ల, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ ఎంపికపై దుమారం రేగుతుంది. సోషల్ మీడియా వేదికగా తమ్ముళ్లు విమర్శలు ఎక్కిపెట్టారు. జిల్లా కమిటీలో అర్హులు కంటే అనర్హులకు పెద్దపిఠ వేశారంటు పలువురు తమ్ముళ్లు సోషల్ మీడియా వేదికగా వాట్సాప్ గ్రూపులో పార్టీ నేతలకు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ప్రదానంగా మంత్రి సవితమ్మ ప్రతినిధ్యం వహిస్తున్న పెనుగొండ నియోజకవర్గం పరిధిలోని ఓ మండలానికి చెందిన ఓసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి తెలుగుదేశం పార్టీ నూతన కమిటీలో జిల్లా స్థాయి పదవీని కేటాయించడం పట్ల పలువురు పార్టీ శ్రేణులు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతు సోషల్ మీడియా వేదికగా వాట్సాప్ గ్రూపుల్లో విమర్శలు సందిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ఎంతోమంది క్రమశిక్షణ కలిగిన నాయకులను, కార్యకర్తలను పక్కన పెట్టి ఏనాడూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొననీ ఇతర పార్టీ నుండి వలస వచ్చిన వ్యక్తికి ఒక్కసారిగా జిల్లా స్థాయి పదవులు ఎలా ఇస్తారంటు పలువురు తమ్ముళ్లు సోషల్ మీడియా ద్వారా నిలదీస్తున్నారు. పార్టీ ప్రతిపక్షం ఉండి కార్యకర్తలు ఇబ్బందులలో వున్నపుడు పోరాడని వ్యక్తి కీ నేడు పదవి ఇవ్వడం సారి ఐనదా అని మదన పడుతున్నారు. శ్రీ శక్తీ పథకం ప్రచారం కొరకు నాయకులు వస్తే నాడు కొడ్డుపై నిలబెట్టివారు నేడు జిల్లా నాయకులు ఐనరాని వారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా స్థాయిలో పదవులు పొందిన వ్యక్తులు ఏ మేరాకు పార్టీ శ్రేణులను కలుపుకొని ఎలా పని చేస్తారో ఫలితల్లో చూస్తాం అంటూ పలువురు పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు.

# విశ్వేశ్వర్ రెడ్డి.. మంత్రి పయ్యావుల కేశవ్‌ను విమర్శించే స్థాయి నీకు లేదు

**విడపనకల్ తెదేపా మండల కన్వీనర్ బిడి మారయ్య**



విడపనకల్, మేజర్ న్యూస్ : గత జగన్ ప్రభుత్వంలో భూకబ్జాలకు అలవాటు పడి మీ వెంట తిరిగే నాయకులు ఇప్పుడు భూ కబ్జాల పేరుతో గ్రామాల్లో అలాజడి సృష్టిస్తే ఊరుకునేది లేదని తెదేపా మండల కన్వీనర్ బీడీ మారయ్య, మాజీ ఎంపీపీ ప్రతాప్ నాయుడు, భీమలింగ చౌదరి, హనుమంతు హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలో తెదేపా నాయకులు విలేకరులతో మాట్లాడారు. ఒక గ్రామానికి చెందిన దేవాలయ భూమి వివాదాన్ని పయ్యావుల సోదరులకు అంటగట్టడం మీకు తగునా అని ప్రశ్నించారు. దేవాలయానికి ఇచ్చిన భూమిని కొనేందుకు మీ నాయకులకు సిగ్గుందా అని నిలదీశారు. భూకబ్జాలు, మామూళ్ల వసూళ్లకు పాల్పడతామంటే ఊరుకునేది లేదని గుర్తు చేశారు. ఆర్థిక మంత్రి కేశవ్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ముందుకు పోతున్నారని, ఆయన ప్రయత్నాలను అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. తమ కుమారుడు కూడేరు తో పాటు మరిన్ని మండలాల్లో భూకబ్జా పాల్పడిన విషయాన్ని తమరు మరిచిపోయారని ఎద్దేవా చేశారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు ఎక్కడ అవినీతి అక్రమాలకు పాల్పడలేదని, పయ్యావుల సోదరుల అడుగుజాడల్లో క్రమశిక్షణతో వెలుగుతున్నారని తెలిపారు. తమ పార్టీ నాయకులు, సానుభూతిపరులు మాత్రం ఎక్కడ దేవాలయ భూమి కనిపిస్తే అక్కడ కబ్జా చేస్తున్నారని, గ్రామానికి ఇచ్చిన భూమిని నకిలీ పేర్లతో రిజిస్ట్రేషన్ చేసుకుని అక్రమంగా సాగు చేస్తుంటే ఒక మాజీ ఎమ్మెల్యేగా అలాంటి చర్యలకు వత్తాసు పలకడం నీకు సమర్ధనీయమేనా అని ప్రశ్నించారు. మరోసారి పయ్యావుల సోదరుల పట్ల అనుచితంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు జనార్ధన్ పల్లి సర్పంచ్ జనార్దన్ నాయుడు, దేవేంద్ర, శీన, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉరవకొండలో జూడో లీగ్ టోర్నమెంట్

**వ్యాయామ ఉపాధ్యాయుని హలిమా**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ ( సెంట్రల్ ) ఉన్నత పాఠశాలలో అనంతపురం ఆర్ డి టి ఆధ్వర్యంలో నేడు (ఆదివారం) జూడో లీగ్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు జూడో క్లబ్ ఇన్చార్జ్, వ్యాయామ ఉపాధ్యాయిని హలీమా శనివారం తెలిపారు. ఉరవకొండ నియోజకవర్గంలోని ఉరవకొండ, బెలుగుప్ప, వజ్రకరూర్ మండలాల నుంచి దాదాపు 100 మంది క్రీడాకారులు ఈ టోర్నమెంట్లో పాల్గొంటున్నట్లు గుర్తు చేశారు. వైట్ కేటగిరి ఆధారంగా ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు క్లబ్ ఇన్చార్జి తెలిపారు. ఎన్నో సంవత్సరాల తర్వాత జూడోను ఉరవకొండలో పున‘ ప్రారంభించడంతో చాలామంది క్రీడాకారులు నేర్చుకోవడానికి ముందుకొస్తున్నారని తెలిపారు.

## ఎస్సైకు ఘన సన్మానం

**- బిజెపి అధ్యక్షుడు పాతన్న**



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సై సాయికుమార్ ను మండల బిజెపి అధ్యక్షులు గుడిసె పాతన్న, జిల్లా కో కన్వీనర్ పాల బండ్ల ఆంజనేయులు బ్రహ్మసముద్రం పోలీస్ స్టేషన్లో ఎస్సైకు ఘన సన్మానం చేశారు. అనంతరం ఎస్సై సాయి కుమార్, బిజెపి మండల అధ్యక్షులు పాతన్న లు మాట్లాడుతూ మండలంలోని, అనుమానితుల వ్యక్తులు కనిపించిన, మద్యం, ఇసుక తదితర కార్యక్రమాలకు పాల్పడే వ్యక్తులను పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై మండల బిజెపి అధ్యక్షులకు విజ్ఞప్తి చేశారు.

## ఇంటి స్థలాల కొరకు దరఖాస్తుల పరిశీలన



కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రం లోని హౌసింగ్ ఫర్ ఆల్ పథకం కింద ఇంటి స్థలాల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను శనివారం కనేకల్ విఆర్ఓ పవన్ కుమార్ పరిశీలించారు. అర్హులైన వారికి ఇంటి స్థలం మంజూరు పరిశీలించి అధికారులకు నివేదిక పంపుతున్నట్లు వీఆర్వో పవన్ కుమార్ తెలిపారు.

## నీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే





కంబదూరు, మేజర్ న్యూస్ : మండలంలోని కూరకులపల్లి గ్రామంలో ఎమ్మెల్యే సురేంద్ర బాబు ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్షుడు జైరాములు మరియు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు సమక్షంలో బోర్ వేయించారు. గతంలో గ్రామంలో నీరు లేక ప్రజలు నానా అవస్థలు పడేవారు, ఉన్న నీరు ఇంకిపోవడం వలన ప్రజలకు నిత్యవసరాలకు నీరు లేకుండా అనేక రకాల ఇబ్బందులు గురయ్యారు. సమస్యను గ్రామ టిడిపి నాయకులందరూ కలిసి సురేంద్రబాబు తెలియజేసిన వెంటనే తక్షణమే బోర్ వేయించారు. వేయించిన బోర్ లో 3 ఇంచులు నీరు పడ్డాయి. గ్రామ ప్రజలందరూ కూడా సురేంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నీటి సమస్యను పరిష్కరించిన సురేంద్రకు గ్రామ ప్రజలందరూ హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లా కార్యదర్శి నరేష్‌ను సన్మానించిన వెంకటరమణ పల్లి టిడిపి నాయకులు



గోరంట్ల, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన టీడీపీ సీనియర్ నాయకుడు పూలేరు మాజీ సర్పంచ్ జీనవాండ్లపల్లి నరేష్ తో పాటు టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరిని లవెంకటరమణపల్లి టీడీపీ నాయకులు, కార్యకర్తలు స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం నాడు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నరేష్ బాలకృష్ణ కు పూలమాలలు పూల బోకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే దుశ్శలతో సత్కరించారు. ఈ సందర్భంగా చౌక దుకాణం డీలర్ సోము శేఖర్ మాట్లాడుతూ తమ నాయకురాలు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖచేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవితమ్మ ఆశీర్వదంతో జిల్లా కార్యదర్శి ఎన్నికైన నరేష్ నియమితులు కావడం ఆనందమన్నారు. మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరిని అలాగే జిల్లా టిడిపి కార్యదర్శి జీనవాండ్లపల్లి నరేష్ కుమార్ ని వెంకటరమణ పల్లి టిడిపి నాయకులు అంగడి గంగాధరప్ప, స్టోర్ డీలర్ సోమశేఖర్, గాండ్ల రామచంద్రప్ప, వెంకటేష్, మదన్మోహన్, ప్రభాస్, జెసిబి శ్రీనివాసులు, తదితరులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను కాపాడుకుంటూ ప్రజల నమ్మకాలను వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి జిల్లా కార్యదర్శిగా నా వంతు కృషి చేస్తానని నరేష్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## సంఘం సభ్యుల జీవనోపాధి కోసమే ఈ నారి సిఆర్పిల ఎంపిక

**- ఏపీఎం చంద్రశేఖర్**

యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం వెలుగు కార్యాలయం నందు శనివారం ఏపీఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈనారి సిఆర్పిల ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలో 41 గ్రామైక్య సంఘాలు ఉన్నట్లు 25 సంఘాలలోపు 15 గ్రామ సంఘాలు 25 సంఘాల పైన ఉన్న గ్రామ సంఘాలు 26 ఉన్నట్లు ఆయన తెలిపారు. సెర్ప్ అధికారి వాకాటి కరుణ ఆదేశాల మేరకు 25 సంఘాల లోపల ఉన్న గ్రామ సంఘాలకు ఇద్దరు ఈ నారి సిఆర్పిలు 25 అంతకన్నా ఎక్కువ సంఘాలు ఉన్న గ్రామైస్య సంఘాలకు 10 సంఘాలకు ఒక ఈనారీ ఇద్దరు సిఆర్పిలు పనిచేసే విధంగా ఎంపిక చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎంపికైన సిఆర్పి లకు ఒక రోజుకి 300 రూపాయలు నెలలో ఐదు రోజులు వారి గ్రామంలో వారి సంఘాల కోసం జీవనోపాదులు గుర్తించి , సంఘం సభ్యులకు అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. మన డబ్బులు – మన లెక్కలు పది సంఘాలకు ఒకరు పని చేస్తారని ఆయన అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ అధ్యక్షురాలు నసీమా, సీసీలు సుధాకర్ రావు, మల్లికార్జున, పుల్లయ్య, లక్ష్మయ్య, పద్మావతి, సిబ్బంది ప్రియాంక, యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు. 27+టూ 28 :

## ముత్తుకూరు బీబీకు కత్తుల బాబ్జీ అభినందనలు



ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ సత్య సాయి జిల్లా అధికార ప్రతినిధిగా ఎంపికైన ధర్మవరం పట్టణాల చెందిన ముత్తుకూరు బీబీ కి పలువురు అభినందనలు తెలిపారు. పట్టణంలోని 18వ వార్డు టిడిపి ఇన్చార్జ్ కత్తుల బాబ్జి, ఆయన సతీమణి హిందూపురం పార్లమెంటు టిడిపి కార్యదర్శి కత్తుల సునీత లు జిల్లా అధికార ప్రతినిధిని ఘనంగా సన్మానించారు. ముత్తుకూరు బీబీ టిడిపి ఆవిర్భావం నుంచి ఆ పార్టీ అభ్యున్నతి కోసం ఆమె కుటుంబం పనిచేస్తూ వస్తోంది. ప్రస్తుతం బీబీ తెలుగుదేశం పార్టీ ధర్మవరం పట్టణ అధ్యక్షురాలుగా పనిచేస్తుంది. ఈమె నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## బాలికల వసతి గృహంలో తిష్ట వేసిన సమస్యలు



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం ప్రభుత్వ బాలికల వసతి గృహంలో పలు సమస్యలు తిష్ట వేసినట్లు స్థానికులు తెలిపారు. పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు వార్డెన్ జ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆమెను అడిగి పలు సమస్యలు తెలుసుకున్నారు. వార్డెన్ జ్యోతి మాట్లాడుతూ గత మూడు నెలలుగా నైట్ వాచ్ మెన్ లేరని, ఒక వంట మనిషి, పనిమనిషి బాలికలకు రాత్రి వేళలో కాపల ఉంటున్నట్లు తెలిపారు. నైట్ వాచ్ మెన్ ఉంటే బాలికలకు రక్షణ ఉంటుందన్నారు. అదనపు పనిమనిషిని ఒకరిని నియమిస్తే ప్రస్తుతం ఉన్నవారికి పని ఒత్తిడి తగ్గుతుందని వార్డెన్ చెప్పుకొచ్చినట్లు వారు తెలిపారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయము నందు ఫిర్యాదుల దినోత్సవం సందర్భంగా ఈ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు మాదిగ, అధికార ప్రతినిధి చిరంజీవి మాదిగ, డేవిడ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుల ప్రోద్భలంతోనే
# అస్మిత్‌రెడ్డిపై ఆరోపణలు

**ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డికి టిడిపికి క్షమాపణ చెప్పిన విజయ రెడ్డి**



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెద్దవడుగూరు చెందిన ఓ యువకుడు రెండు రోజుల క్రితం తెలుగుదేశం పార్టీ కార్యకర్త నైనా నాకు నా తల్లి మానసిక స్థితి బాగా లేకపోవడంతో ఇంక పెన్షన్ కావాలని ఏ నాయకుడిని అడిగినా స్పందించడం లేదంటూ తెలుగుదేశం పార్టీపై వ్యతిరేక వీడియో సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది కాస్త వైరల్ గా మారింది. ఆ వీడియోలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిని మరియు తెలుగుదేశం పార్టీని తీవ్రస్థాయిలో విమర్శించారు. నేడు అదే వ్యక్తి కొంతమంది వైసీపీ నాయకుల ప్రోద్భలంతోనే తను ఆ వీడియో చేశారని నేడు తన తప్పు తెలుసుకుని తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డికి క్షమాపణలు చెబుతూ మరో వీడియో పోస్ట్ చేయడంతో ఆ వివాదానికి తెరపడ్డట్టు అయ్యింది. ఈ సందర్భంగా మండల కూటమి నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఎక్కడ మా ఎం ఎల్ ఏ అస్మిత్ రెడ్డి గారి పై ఎలాంటి తప్పుడు ఆరోపణలు చేసిన సహించేది లేదు అని తెలిపారు.కూటమి ప్రభుత్వం లో పార్టీ లతో సంబంధం లేకుండా అర్హులు అయిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుంది అని తెలిపారు ఇప్పటికైనా వై సి పి నాయకులు ఇలాంటి చిల్లర ప్రయత్నాలు చేయడం మానుకోవాలి అని తెలిపారు.

## ఇంటి తాళాలు పగలగొట్టి బంగారం, నగదు, వెండి దోచుకెళ్లిన దుండగులు



కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఎదురుగా గల అబ్దుల్ లతీఫ్ ఇంటి తాళాలు పగలగొట్టి బంగారు వెండి నగదు దోచుకెళ్లిన దుండగులు. ఇంటి యజమాని లతీఫ్ వాళ్ళ కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు గత రెండు రోజుల క్రితం లతీఫ్ భార్య చిన్నాయన వజ్రకరూరులో మరణించడంతో చూడదానికి వెళ్లి అలాగే హైదరాబాద్ కి వెళ్ళమని తెలిపారు. తిరిగి వచ్చేసరికి ముందు తలుపులు తీయగా వెనక తలుపులు పగలగొట్టి చోరీ జరిగినట్లు గుర్తించామని తెలిపారు. బంగారు వెండి నగదు ఇంటి పట్టా మరియు పాస్ పుస్తకం దొంగలు దోచుకెళ్ళినట్లు వారు తెలిపారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలాన్ని సీఐ వెంకటరమణ ఎస్సై పరిశీలించి డాగ్స్ స్క్వాడ్ రప్పించి విచారణ ముమ్మరం చేపట్టారు. ఇది స్థానికుల పనేనని అనుమానిస్తున్నట్లు వారు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నిరుద్యోగులను కూటమి ప్రభుత్వం దగా పై ఆగ్రహం

**- టవర్ క్లాక్ వద్ద ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భిక్షాటన**




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఇచ్చిన హామీను కూటమి ప్రభుత్వం నెరవేర్చకుండా నిరుద్యోగులను దగా చేయడంపై ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని టవర్ క్లాక్ వద్ద ఖాళీ ప్లేట్ల తో .. వ్యాపార దుకాణాలు వద్ద నాయకులు భిక్షటన చేస్తూ వినూత్న తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్, జిల్లా అధ్యక్షుడు కావలి కోట్రేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాల కారణంగా నిరుద్యోగుల పరిస్థితి రోజురోజుకు మరింత దయనీయంగా మారిందని, చేతగాని దద్దమ్మ ప్రభుత్వం వల్ల నిరుద్యోగులు రోడ్డునెక్కి భిక్షాటన చేయాల్సిన పరిస్థితికి చేరుకున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉద్యోగ హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం మౌనం పాటించడం వల్ల చదువుకున్న యువత నిరాశలోకి నెట్టివేయబడుతుందని పేర్కొన్నారు.ప్రతిభావంతుల యువతకు నిరుద్యోగ భృతి రూ. 3000, ఖాళీ పోస్టుల భర్తీ, వాలంటీర్లకు భద్రమైన ఉద్యోగ భవిష్యత్తు వంటి హక్కులు ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. వాలంటరీ ఉద్యోగాల సమస్య, గౌరవ వేతనం ఆలస్యం, భవిష్యత్తుపై స్పష్టత లేకపోవడం వలన వాలంటీర్లను మళ్లీ నిరుద్యోగుల జాబితాలో చేరుస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు."ఉద్యోగం ఇవ్వండి, లేకపోతే జైల్లోనైనా వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు ఉపాధ్యక్షులు ధనుంజయ, దేవా ,నగర అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ ,ఆనంద్ ,సహాయ కార్యదర్శులు సురేంద్ర ,అశోక్, ఉదయ్, తేజ ,నంద, రియాజ్ ,నసీర నిరుద్యోగులు పాల్గొన్నారు.

## బొమ్మనహాళ్ ఎస్సై నబిరసూల్‌కు ఎస్పీ అభినందనలు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ ఎస్సై నబిరసూల్ అనంతపురం ఎస్పీ జగదీష్ అభినందించారు. అక్రమ ఆయుధాలు ముఠా అరెస్ట్ చేయడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ ప్రతిభకు గుర్తింపుగా ఎస్పీ చేతులు మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. బొమ్మనల్ మండలంలోని అన్ని రాజకీయ పార్టీలు అభినందనలు తెలియజేశారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం నేమకల్లు గ్రామంలో వెలిసిన ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి విశేషంగా పంచామృత అభిషేకం. విశేషంగా పుష్పాలంకరణ, మహా పూర్ణాహుతి, మహా మంగళహారతి ప్రాకారోత్సవము నిర్వహించారు. సందర్భంగా ఆంజనేయ స్వామి మూలవిరాట్ కు వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాద్ వినియోగము. అన్న ప్రసాద్ సమస్త భక్తాదులు స్వామివారి సేవలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాద్ స్వీకరించి ఆంజనేయస్వామికి అనుగ్రహం పొందాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. జిల్లా నలుమూలించే కాక కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు తరలివచ్చి పూజలు అభిషేకాలు చేయించుకుని మొక్కుబడులను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో నరసింహారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులులను వృద్ధాశ్రమాలకు పంపించడం మన సంస్కృతి కాదు



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు మున్సిపాలిటీ దదగట్ట రోడ్డు నందు పదవి వీరమణ వైద్యులు చెంచుగల్ల చింతన, వారి సతీమణి శోభారాణి ఆహ్వానం మేరకు, మన కళ్యాణదుర్గంలో మహిళల వృద్ధాశ్రమం కార్యక్రమానికి హాజరైన తెలుగుదేశం పార్టీ మున్సిపల్ చైర్ పర్సన్ గౌతమి సోమశేఖర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీ రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి రావడం కొంచెం బాధగా కొంచెం సంతోషంగా ఉన్నది. బాధ అని ఎందుకన్నానంటే తమ తల్లిదండ్రులను పిల్లలు ఇలా వృద్ధాశ్రమానికి పంపియడం అనేది మన సంస్కృతి కాదు,మన సాంప్రదాయం అంతకన్నా కాదు, ఒకప్పుడు మన సమాజంలో తల్లి తండ్రి అంటే దైవంగా భావించేవారు, కాలం మారి తల్లి తండ్రుల మధ్యలో ప్రేమాభిమానాలు తగ్గి వృద్ధాశ్రమాలు పెరుగుతున్నాయి ఇది చాలా బాధాకరం. సంతోషం అని ఎందుకన్నానంటే ఈ వృద్ధాశ్రమంలో పిల్లలు వదిలేసిన తల్లిదండ్రులు ఉంటారు,నిజంగా అందరినీ పోగొట్టుకొని ఉండే వృద్ధులు ఉంటారు,అలాంటి వాళ్లకు ఇలాంటి వృద్ధాశ్రమాన్ని మొదలు పెట్టినందుకు చాలా సంతోషంగా ఉంది.ఇంతటి మహోన్నతమైన కార్యక్రమానికి మేము రావడం చాలా చాలా సంతోషిస్తున్నాను, అని చింతన్న కి మున్సిపల్ చైర్ పర్సన్ మార్కెట్ యాడ్ చైర్మన్ సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా టిడిపి నూతన అధ్యక్ష,కార్యదర్శులకు సన్మానం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : టిడిపి అనంతపురం జిల్లా అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన పూల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరిలను శనివారం నగరంలో వారి నివాసాలలో ఏపీఐఐసీ సభ్యులు చల్లా లక్ష్మీ ప్రసాద్,కురుబ సాధికార సమితి రాష్ట్ర డైరెక్టర్ కురుబ నారాయణస్వామిలు పుష్పగుచ్చాలు అందజేసి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి శాలువా కప్పి సన్మానించారు. నూతన అధ్యక్షులు, కార్యదర్శులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ... పార్టీ బలోపేతానికి ఐక్యంగా కృషి చేస్తామని వారు తెలిపారు.



## తెదేపా జిల్లా నూతన ఉపాధ్యక్షులు కే.రత్నమ్మ నరసింహమూర్తిలను సన్మానించిన శివరాం నాయకులు



అమరాపురం మేజర్ న్యూస్ : కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, మాజీ సర్పంచ్ రత్నమ్మ కే నర్సింహమూర్తి లను శివరం పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ మండలంలో ఎనలేని కీర్తిని సంపాదించి తమదైన శైలిలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులకు నూతన ఉత్తేజంగా ఆదరిస్తూ శివరాం పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులకు అండ దండలుగా ఉంటున్న అమరాపురం తెలుగుదేశం పార్టీ రథసారథి రత్నమ్మ కే నరసింహమూర్తి లకు తెలుగుదేశం పార్టీ జిల్లా నూతన ఉపాధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించడంపై పంచాయతీ నాయకులు హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరన్న, ప్రభాకర్, సీతారామప్ప, మల్లికార్జున, ఈరుమలప్ప, జనసేన శివకుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ గిరీష్, ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్, పత్రికా విలేకరి సిద్దేష్ తదితరులు పాల్గొన్నారు.



# రైల్వే స్టేషన్ లలో నెలకొన్న సమస్యల పరిష్కరించండి..

## -రైల్వే సహాయమంత్రి సోమన్నను కోరిన సిపిఐ..

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పలు రైల్వే స్టేషన్లలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిపిఐ ప్రతినిధి బృందం రైల్వే సహాయమంత్రి సోమన్నను కోరింది. శనివారం హిందూపురం వచ్చిన ఆయనకు సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు దేవరగుడి జగదీష్, శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి యం.వేమయ్య యాదవ్ లు కలిసి ఉమ్మడి అనంతపురం జిల్లాలో నెలకొన్న రైల్వేసమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందజేశారు. గుంతకల్లు రైల్వేస్టేషన్లో బోగీలనుశుభ్రపరిచేందుకు పడమటి గుంతకల్లు,తిమ్మనచర్ల స్టేషన్లలో పిట్ లైన్ లను ఏర్పాటు చేయాలని గుంతకల్లు, అనంతపురం, ధర్మవరం, హిందూపురం రైల్వే స్టేషన్ లలో వృద్ధుల సౌకర్యార్థం బ్యాటరీకార్లను ఏర్పాటు చేయాలని, ధర్మవరం,హిందూపురం స్టేషన్లలో లిఫ్టులు,ఎస్కె లేటర్లను ఏర్పాటు చేయాలని గుంతకల్లు రైల్వే డివిజన్ లో టిక్కెట్ చెకింగ్ సిబ్బందిపై విధించిన టార్గెట్ లను, వాటిపై సిబ్బందిపై యాజమాన్యం తీసుకొనే చర్యలను ఉపసంహరించుకోవాలని వారు కేంద్ర సహాయ మంత్రిని కోరారు.



# అక్రమ అరెస్టులతో ప్రతిపక్ష స్వరాన్ని అణచివేస్తారా?

## టూటౌన్ పోలీస్‌స్టేషన్ ఎదుట వైసీపీ ఆందోళన!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం తీవ్ర ఆందోళనకు దిగారు. గుల్జార్‌పేటకు చెందిన వైసీపీ కార్పొరేటర్ ముంతాజ్ బేగం కుమారుడు దాదును రాజకీయ కక్షసాధింపులో భాగంగా అక్రమంగా అరెస్ట్ చేశారంటూ పార్టీ నేతలు పోలీసుల తీరును తీవ్రంగా ఖండించారు.

నగరంలోని గుల్జార్‌పేటలో రోడ్డు, డ్రెయినేజీ అభివృద్ధి పనులలో భాగంగా నాలుగు రోజుల క్రితం కాలువపై జరిగిన ఆక్రమణలను నగర పాలక సంస్థ అధికారులు తొలగించారు. ఈ ప్రక్రియలో భాగంగా కాలువపై ఉన్న టీడీపీ జెండా దిమ్మెను కూడా కాంట్రాక్టర్ తొలగించగా, దీనిని రాజకీయ అంశంగా మార్చి అధికార పార్టీ నేతలు ఫిర్యాదు చేయడం వెనుక కుట్ర దాగి ఉందని వైసీపీ నేతలు ఆరోపించారు. టీడీపీ నేతల ఫిర్యాదుతో టూటౌన్ పోలీసులు వైసీపీ మైనార్టీ నేత దాదును అరెస్ట్ చేయడం అన్యాయమని, ఇది పూర్తిగా రాజకీయ ప్రతీకార చర్యేనని ఆందోళనకారులు మండిపడ్డారు. అరెస్ట్‌కు నిరసనగా స్టేషన్‌కు చేరుకున్న వైసీపీ శ్రేణులు అక్కడే బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో టూటౌన్ స్టేషన్‌కు చేరుకున్న త్రీటౌన్ సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ రెచ్చగొట్టే విధంగా వ్యవహరించారంటూ వైసీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. తదుపరి టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న డీఎస్పీ శ్రీనివాసరావు వైసీపీ నేతలతో చర్చలు జరిపారు. అరెస్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలను పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన క్రమంగా సద్దుమణిగింది. అయితే, అధికార పార్టీ అండతో పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయిస్తే ప్రజలు సహించరని వైసీపీ నాయకులు హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతులను అణిచే ప్రయత్నాలు మానుకోవాలని డిమాండ్ చేశారు.

# సిపిఐ ఉద్యమాలతోనే భావితరాలకు స్వేచ్ఛ

## ఘనంగా సిపిఐ ఎర్ర జెండా నూరేళ్ల పండుగ

## - సిపిఐ సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున

**రాప్తాడు మేజర్ న్యూస్ :** సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమాలతోనే భావితరాలకు స్వేచ్ఛా ఫలాలు అందుతున్నాయని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రాప్తాడులో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో సిపిఐ ఎర్ర జెండా నూరేళ్ల పండుగ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు . ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిపిఐ పార్టీ ఎర్ర జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీనవర్గాల కోసం వందసంవత్సరముల క్రితము1925 డిసెంబర్ 27 తారీఖున ఉత్తర ప్రదేశ్ కాన్పూర్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించిందని అప్పటి బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని స్వేచ్ఛ సమానత్వం కావాలని పోరాటం చేసి దేశం ఎంతోమంది సీపీఐ నాయకులు కార్యకర్తలు అశువులు బాశారు. దేశంలో కుల, మత,అంటరానితనానికి బడుగు బలహీన వర్గాలకువ్యతిరేకంగా పోరాడి వేర్పాటు శక్తులకు దాడులకు బలి అయ్యారు కమ్యూనిస్టులు కృషి ఫలితంగానే ఆహారకు చట్టం అటవిహక్కులు చట్టం అనేకమైన చట్టాలు



దేశంలో రూపాంతరం చెంది ఎర్ర జెండా సుదీర్ఘ పోరాటాల ఫలితంగా దేశంలో సామాన్య ప్రజలకు శ్రామిక వర్గాలకు ఎంతో ప్రయోజనం కలిగింది. ఆనాటి సాధించుకున్న అనేక హక్కులను ఈ బీజేపీ మతతత్వ పార్టీ అడ్డదారుల్లో చట్టాలను నిర్వీర్యం చేసుకుంటూ శ్రామిక వర్గాల పైన దోచుకోవడానికి కార్పొరేట్ వర్గాలకు ప్రయోజనాలు కలిగించే విధంగా చట్టాలు తయారు చేసుకుంటూ పేదలను పేదలుగా మార్చి కార్పోరేట్ రంగానికి దాసోహమై సంపదంత పెట్టుబడి వాళ్లకు ధారా దత్తం చేస్తున్నది అందుకోసం వందేళ్ళ ప్రస్థానంలో అనేక పోరాటాలు చేసి అమరులైన త్యాగాలను మననము చేసుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ పేద బడుగు బలహీన వర్గాల కోసం పోరాటాలు రూపుదిద్దుకుని సీపీఐపార్టీ ఎర్రజెండాను ముందుకు తీసుకెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు రామకృష్ణ, చలపతి, ఓబులే,నారాయణస్వామి, రఫీ, మౌలాలి, ఆదినారాయణ, గోవిందు, పెద్దన్న,సంజీవులు, శేషమ్మ, దేవి,తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయండి..

## జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్ పిలుపు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఈనెల 31 వ తేదీ నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్టణంలో జరిగే 18వ సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్ శనివారం పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ చేపట్టిన జీపు యాత్ర శనివారం రాయదుర్గం పట్టణం చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక వినాయకసర్కిల్ లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా కార్పొరేట్లకు కొమ్ము కాసి, కార్మిక ఉద్యమాలను అణచివేస్తున్నాయన్నారు. ఒకవైపు ధరలు ఆకాశాన్నంటుతుంటే, మరోవైపు అదాని, అంబాని వంటి కార్పొరేటర్ల ఆస్తులు వందల కోట్లు పెరుగుతున్నాయని ఆరోపించారు. తద్వారా దేశంలో ఆర్థిక అసమానతలు పేదరికం, నిరుద్యోగం ఎన్నడూ లేనంత స్థాయికి దిగజారింది. భారతదేశంలోని సంపద, సృష్టికర్తలైన,




అసంఘటిత, స్కీం, కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ తదితర రంగాల్లో పనిచేస్తున్న కోట్లాది మంది కార్మిక వర్గం సమస్యలపై చర్చించి, భవిష్యత్తు ఉద్యమానికి దిశా నిర్దేశం, చేయడానికి ఈ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున సీఐటీయూ అనుంధ సంఘాలన్నీ ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆర్వీ నాయుడు కోశాధికారి నాగమణి, జిల్లా కమిటీ సభ్యులు రామాంజినేయులు, సీనియర్ నాయకులు నాగరాజు, మున్సిపల్ యూనియన్ నాయకులు రాము, అంగన్ వాడీ యూనియన్ నాయకులు రాధమ్మ, గోవిందమ్మ, ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు పద్మావతి మరియు ప్రజానాట్య మండలి కళాకారులు పాల్గొన్నారు.






# నాటి విద్యార్థుల ఆత్మీయ కలయిక

## ప్రభుత్వ మెడికల్ కళాశాల తొలి సంవత్సర విద్యార్థుల ఆత్మీయ సమావేశం : నాటి గురువులకు ఘన సన్మానం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల 2000 బ్యాచ్ కు చెందిన ఎంబీబీఎస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కళాశాలలో దాదాపు 25 సంవత్సరాల తరువాత ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా భావోద్వేగాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులను ఘనంగా సన్మానించారు. అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యను అభ్యసించి దేశ విదేశాలలో స్థిరపడిన సుమారు 50 మంది వైద్యులు హాజరై తమ పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ అనంతపురం మెడికల్ కళాశాల మాకు కేవలం డిగ్రీని మాత్రమే ఇవ్వలేదని సమాజానికి సేవ చేసే గొప్ప గుణాన్ని నేర్పిందన్నారు. మమ్మల్ని తీర్చిదిద్దిన గురువులను 20 ఏళ్ల తర్వాత మళ్లీ కలుసుకొని సత్కరించుకోవడం తమ పూర్వజన్మ సుకృతమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు కళాశాల ప్రస్తుత సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి. ఒకరిని ఒకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ కార్యక్రమాన్ని ఎంతో విజయవంతంగా నిర్వహించారు.








## ప్రజా దర్బార్‌కు

# విశేష స్పందన

**ప్రజా సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట**

**ఇది మంచి ప్రభుత్వం, అందరికీ మంచి చేయాలన్న ఆలోచన కలిగిన నేత మన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**కదిరి, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతివారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ.. ప్రజా సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం చూపుతున్నారు.అందులో భాగంగాన శనివారం మున్సిపల్ పరిధిలోని 5వార్డులో ప్రజా దర్బార్‌ను ఎమ్మెల్యే నిర్వహించారు. ప్రజలనుంచి నేరుగా ఎమ్మెల్యే కందికుంట వినతులు స్వీకరించి,సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రజా దర్బార్‌లో వచ్చిన అర్జీలను అక్కడికక్కడే పరిష్కారం చూపడంతో పాటు ఆర్థిక పరమైన విషయాల అర్జీలను త్వరలోనే పరిష్కారమార్గాన్ని చూపుతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగానే కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, అధికారులను ప్రజలు వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలను పరిష్కారం చూపాలని, ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేయడంతోనే మీ ముందుకు వచ్చి మీ సమస్యలు తెలుసుకొని పరిష్కారం చూపుతున్నామన్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని,ఇది మంచి ప్రభుత్వమని,మంచి మనసున్న నేత ముఖ్యమంత్రి అయితే పరిపాలన ఎలాఉంటుందో మన సీఎంచేసి చూపుతున్నారన్నారు. 5వార్డు ప్రజలు ఎన్నికల సమయంలో తనకు భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించారని,వారి నమ్మకాన్ని నిలుపుకొంటామని,వార్డును అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజాదర్బార్ కార్యక్రమంలో తనకు ఫించన్లు, ఇళ్లు మంజూరు చేయాలని వినతులు ఇవ్వడం జరిగిందని, ప్రజల నుండి వచ్చిన ప్రతి అర్జీని ఆన్‌లైన్ చేయడంజరుగుతుందని,అర్హులైన వారికి ఇంటి పట్టాతో పాటు ఇల్లును మంజూరు చేస్తామని, అలాగే ఫించన్లు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో 20లక్షలు ఇల్లు నిర్మించాలని లక్ష్యంగా ముఖ్యమంత్రి పెట్టుకొన్నారని, ఆ దిశగా ముఖ్యమంత్రి కృషి చేయడం జరుగుతోందని, అలాగే నియోజకవర్గంలో అర్హులైన వారికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలకు మంచి చేస్తే దండం పెడతారని, ఆ దిశగా ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచనతో మీ వద్దకే వచ్చి మీ సమస్యలను పరిష్కారం చూపడం జరుగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నీసా, స్వచ్ఛ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్‌భాను,ఆర్డీఓ వీవీఎస్ శర్మ, తహశీల్దార్ మురళిక్రిష్ణ, ఇతర అధికారులతో పాటు తెదేపా నాయకులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## దళితులను బలి పశువులుగా చేస్తే

# ఊరుకునేది లేదు

**డివిఎంసీ సభ్యుడు చెరుకూరి గంగులయ్య ఘాటు వ్యాఖ్యలు**



**తనకల్లు, మేజర్ న్యూస్:** రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం దళితులను బలిపశువులుగా చేసి ఆనందం పొందే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డివిఎంసీ) సభ్యుడు చెరుకూరి గంగులయ్య హెచ్చరించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో శనివారం దళిత నాయకులు, గ్రామస్తులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ముత్యాలవారిపల్లిలో ఇటీవల ఒక రాజకీయ నాయకుడి పుట్టినరోజు సందర్భంగా చోటుచేసుకున్న ఘటన లో గర్భిణీ మహిళను మెడ పట్టి తోసిన సంఘటన అత్యంత హేయమైనది, ఇది మానవత్వానికి మచ్చగా నిలుస్తుందని ఆయన తీవ్రంగా ఖండించారు. నిజ నిర్ధారణ లేకుండానే హత్యాయత్నం వంటి తీవ్రమైన కేసులు నమోదు చేయడం ఎంతవరకు న్యాయ సమ్మతమని ప్రశ్నిం చారు. ఇదే సంఘటన అగ్రవర్ణాలకు చెందిన వారితో జరిగి ఉంటే పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉండేదని వ్యాఖ్యానించారు. పార్టీలకు అతీతంగా దళితులంతా ఏకతాటిపైకి వచ్చినప్పుడే ఇలాంటి దుర్ఘటనలకు అడ్డుకట్ట వేయగలమన్నారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం చట్టం ముందు అందరూ సమానులే అని గుర్తు చేశారు. ఇరువర్గాల దళితులకు సమన్యాయం చేసి పరస్పర అవగాహన కల్పించాల్సిన పోలీస్ అధికారులు బాధితులను బేడీలు వేసి గ్రామ వీధుల్లో తిప్పడం సమాజంతలదించుకునే విషయమన్నారు.అనంతరం బాధితుడిపై నమోదైన హత్యాయత్నం కేసును పూర్తిస్థాయిలో విచారించి తగిన సడలింపులు ఇవ్వాలని ఎస్ఐ గోపికి వినతిపత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో డివిఎంసీ సభ్యుడు చెరుకూరి గంగులయ్యతో పాటు ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ తోపు పారేసు, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరసింహులు, కొండయ్య, విజయ్ కుమార్, పుప్పాల అంజి, శంకర, రజిని, ముత్యాల వారి పల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పారిశ్రామికవేత్త ఎంజీ రెడ్డి

# జన్మదిన వేడుకలు

**-మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ**



**తనకల్లు, మేజర్ న్యూస్ :** ప్రముఖ పారిశ్రామికవేత్త, వైఎస్ఆర్సీపీ నాయకులు ఎంజీ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తూ ఆయన మరోసారి ప్రజల హృదయాలను గెలుచుకున్నారు.ఈ సందర్భంగా తనకల్లు ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రిలో పనిచేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులకు చీరలను, సెక్యూరిటీ గార్డ్‌లకు బట్టలను అందజేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఎంజీ రెడ్డి చేపట్టిన ఈ సేవా కార్యక్రమాలను రోగులు, ఆసుపత్రి సిబ్బంది అభినందించారు.అంతకుముందు పార్టీ నాయకులు దేశాయి సంజీవ రెడ్డి స్వగృహంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మబ్బు అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఎంజీ రెడ్డి నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందడం హర్షణీయమన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆయనకు భవిష్యత్తులో మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.అలాగే కొక్కంటి క్రాస్‌లో భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలు, అభిమానులతో కలిసి సంబరాలు జరిపారు. కదిరిలోని మాధవ గురుకుల సేవాభారతిలో పార్టీ యువ నాయకులు వినోద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి చిన్నారులకు అన్నదానం నిర్వహించారు. చిన్నారుల ముఖంలో చిరునవ్వులు పూయించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని నాయకులు తెలిపారు. ఎంజీ రెడ్డి చేపట్టిన సేవా కార్యక్రమాలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు కొనియా డారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, సర్పంచులు సరస్వతి, రామచంద్రారెడ్డి, నాయకులు భక్తవత్సల రెడ్డి, సంజీవరెడ్డి, నాగభూషణ్ రెడ్డి, నిజాం, నరేంద్ర, హరినాథ్ రెడ్డి, సూరి, బాబ్జాన్, అమీర్, రామకృష్ణ, నరసింహారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, హేమశేఖరెడ్డి, చంద్రమోహన్, మాధవరెడ్డి, బయరెడ్డి, నారాయణ స్వామి, కొండయ్య, భాను, మోహన్, విజయ్ కుమార్, శివ, హరి, రమేష్ నాయక్, జగదీష్, తులసమ్మ, సాదిక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## పారిశ్రామికవేత్త ఎంజీ రెడ్డి జన్మదిన వేడుకలు

**-మాధవ గురుకుల సేవా భారతిలో పేద విద్యార్థులతో కేక్ కట్**

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** కదిరి పట్టణంలోని మాధవ గురుకుల సేవా భారతి కార్యాలయంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంజీ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకులంలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆత్మీయంగా జరుపుకున్నారు. వైఎస్సా ర్‌సీపీ యువ నాయకులు వినోద్ సహకారంతో విద్యార్థులకు అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్న మాధవ గురుకుల సేవా భారతిని గుర్తించి, విద్యార్థులతో కలిసి జన్మదిన వేడుకలు నిర్వహించడం ఎంజీ రెడ్డి గారి సామాజిక బాధ్యతకు నిదర్శనమని కొనియాడారు. ఈ కార్య క్రమంలో గురుకుల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ కమిషన్ సభ్యుడిని కలిసిన రాంప్రసాద్



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి వెంకటప్ప ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ బి. రాం ప్రసాద్ నాయక్ కలిశారు. ఆయనతో కలిసి జిల్లాలో ఉన్నటువంటి గిరిజన సమస్యల పైన పలు విషయాలు చర్చించి, గిరిజనులపైన దాడులైతేనేమి అత్యా చారం, అరికట్టాలని ఎస్టి కమిషన్ సభ్యుడికి విన్నవించారు.

## తెదేపా జిల్లా నూతన ఉపాధ్యక్షురాలు కే రత్నమ్మ నరసింహమూర్తిలకు ఘన సన్మానం



**అమరాపురం మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక మాజీ సర్పంచ్ మాజీ ఎంపీపీ మాజీ జడ్పిటిసి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కే రత్నమ్మ నరసింహారెడ్డి ల కు మండల పరిధిలోని హెచ్ బి ఎన్ కాలనీ మహిళా నాయకురాలు యానిమేటర్ సంఘం కోశాధికారి గౌరమ్మ మరియు మాజీ మండల సమైక్య సెక్రెటరీ శ్యామల ఘన సన్మానం చేశారు. వారు మాట్లాడుతూ మండలంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి ఎనలేని సేవలు అందించి నిరంతర పార్టీకి సేవ చేస్తూ తమదైన శైలిలో నాయకత్వ లక్షణాలను సమకూర్చుకొని అటు మహిళా లోకానికి స్నేహ శైలిగా మిత్ర బృందం ఏర్పరచుకొని మనకు అత్యంత సన్నిహితంగా వ్యవహరించే రత్నమ్మ గారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు వారు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి తెలియజేశారు.

## టెట్ , సి పి ఎస్ రద్దు చేయాలని కేంద్ర మంత్రి సోమన్నకి వినతి పత్రం అందజేసిన...

# ఎస్ టి యు జిల్లా నాయకులు



**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:-** హిందూపురం కు విచ్చేసిన రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న ని ఎస్ టి యు శ్రీ సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం గోపాల్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రవ్యాప్తంగా 2010 కన్నా ముందుగా నియమింపబడిఉన్నటువంటి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలని అదేవిధంగా సిపిఎస్ ను రద్దు చేయాలని వినతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రధాన కార్యదర్శి రాము రవీంద్రనాథ్ ఠాగూర్ హైస్కూల్ హెచ్ఎం విజయ్ కుమార్ నాయక్ మహేష్ ఈశ్వర్ మొదలగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చాకర్లపల్లి రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి జాతికి అంకితం చేసిన కేంద్ర మంత్రి సోమన్న

### -ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు

### ప్రాంత అభివృద్ధికి ఊతం : మంత్రి సవిత



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలంలోని పున రాభివృద్ధి చేయబడిన చాకర్లపల్లి రైల్వే స్టేషన్‌ను రైల్వే, జలశక్తి కేంద్ర సహాయ మంత్రి వర్యులు వి. సోమన్న శనివారం ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి వ ఎస్. సవిత, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ చాకర్లపల్లి రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి ద్వారా ప్రయాణికులకు ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఈ అభివృద్ధి స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం తో పాటు, ప్రాంత ఆర్థిక-సామాజిక పురోగతికి గణనీయంగా దోహదపడుతుందని పేర్కొన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మౌలిక వసతుల అభివృద్ధి నిరంతరం గా కొనసాగుతోందని అన్నారు. పెనుకొండ పట్టణం చారిత్రక ప్రాధాన్యతతో పాటు వేగంగా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో,పెనుకొండ రైల్వే స్టేషన్‌ను ఆధునికీకరించి అప్‌గ్రేడేషన్ చేయాలని కేంద్ర మంత్రిని మంత్రి సవిత కోరారు. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే, ఇప్పటికే మంజూరైన చాకర్లపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబి) పనులను వేగవంతం గా పూర్తి చేయాలని కోరారు. పెనుకొండ (ఆంధ్రప్రదేశ్) నుంచి పావగడ (కర్ణాటక) వరకు కొత్త రైల్వే లైన్ ఏర్పాటు దిశగా సర్వే నిర్వహించి అనుమతి ఇవ్వాలని కోరుతూ, ఈ రైల్వే లైన్ ద్వారా రెండు రాష్ట్రాల మధ్య రవాణా, వాణిజ్య కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. అదేవి ధంగా, పెనుకొండ ప్రజల ప్రయాణ సౌకర్యాల దృష్ట్యా లిబసవ ఎక్స్‌ప్రెస్, లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్, యశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్‌లి రైళ్లను పెనుకొండ రైల్వే స్టేషన్‌లో నిలుపుదల చేయాలని కేంద్ర మంత్రి వి. సోమన్న కి మంత్రి సవిత ప్రత్యేకంగా విన్నపించారు.ఈ కార్యక్రమం లో రైల్వే శాఖ ఉన్నతాధికారులు, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభం



**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:** హిందూపురం పట్టణంలో తహసీల్దార్ కార్యాలయంలో హిందూపురం టెన్నిస్ క్లబ్ ఆధ్వర్యంలో, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సభా అధ్యక్షతన ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ ను మున్సిపల్ పర్సన్ కి ఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శిలు శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది ప్రపంచవ్యాప్తంగా ఆడే ఒక ప్రసిద్ధ ఆట. ప్రతి రోజు టెన్నిస్ ఆట ఆడడం వలన టెన్నిస్ ఆడటం వల్ల శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యం, ఎముకల బలం, గుండె ఆరోగ్యం మెరుగుపడతాయి, బ్యాలెన్స్ పెరుగుతుంది, సామాజిక నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి, ఇది పూర్తి శరీర వ్యాయామం, కేలరీలను బర్న్ చేస్తుంది మరియు రోగనిరోధక శక్తిని పెంచుతుందని, పుర ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాకులు నెట్టప్ప, రాజ్యలక్ష్మీ మోహన్, విజయ్ కుమార్, కొండా రెడ్డి, నగేష్, నరసింహ రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, మైనార్టీ కమీషన్ డైరెక్టర్ షఫీ, టీడీపీ నాయకులు అమరనాథ్ , భాస్కర్ (బాచి), డైమండ్ బాబా, సుమో శీన,అజ్మతుల్లా మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## హిందూపురం - మచిలీపట్నం వరకు రైలు పొడిగించాలని రైల్వే సహాయ మంత్రి సోమన్నకు వినతి



**హిందూపురం మేజర్ న్యూస్:-** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం, ముద్దిరెడ్డిపల్లి ప్రాంత ప్రజలు కేంద్ర రైల్వే శాఖా సహాయ మంత్రి సోమన్న ని కలిసి ధర్మవరం-మచిలీపట్నం రైలును హిందూపురం వరకు పొడిగించాలని వినతి పత్రం ఇచ్చారు.అమరావతి రాజధానిగా ఏర్పడుతున్న నేపథ్యంలో హిందూపురం నుంచి విజయవాడకు ప్రయాణించే ప్రయాణికులు, విద్యాభ్యాసం కోసం వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు ఎక్కువగా ఉన్నారనీ, అంతేకాకుండా, పెనుకొండ, పుట్టపర్తి, మడకశిర, గౌరిబిదనూరు ప్రాంతాల ప్రజలకు కూడా ఇది సౌకర్యంగా మారుతుందని అర్జిలో పేర్కొన్నారు.ఈ రైలు పొడిగింపు ద్వారా పై ప్రాంతాల ప్రజల సమస్యలు పూర్తిగా పరిష్కారమవుతాయని, ప్రయాణ సౌలభ్యం మరింత మెరుగవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి దృష్టి సారించి సానుకూల చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చారు కీర్తి, రామాంజనేయులు, శ్రీధర్ బాబు, రవి శేఖర్, హరినాథ్ బాబు, బండి కిష్టప్ప , శేషు , ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు యాదవ ఆత్మీయ సమ్మేళనం

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో అఖిల భారతీయ యాదవ మహాసభ ఆత్మీయ సమావేశం ఘనంగా జరగనుంది. శనివారం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసప్ప యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ, ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు చంగా వెంగళరావు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, కార్పొరేషన్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ సమావేశంలో యాదవులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా యాదవులు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా ఎదుగుదలకు తీసుకోవలసిన కార్యచరణ పై చర్చించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని యాదవ సంఘం నాయకులు, యాదవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వైద్యం అందక ప్రైవేట్‌కు పయనం

### స్కానింగ్ ఎక్సరే లేదంటూ నిర్లక్ష్య సమాధానం

### అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటుకు పయనమైన రోగులు

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో ఇది పరిస్థితి



**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 27:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యం అందాలంటే అత్యంత కష్టమైన పరిస్థితి నెలకొంది. శనివారం మధ్యాహ్నం అత్యంత హృదయ విదారకమైన ఘటన చోటుచేసుకుంది. అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం లోని సింగనమల మండలం శివపురం వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడిన ఘటనలో దంపతులు ఆదినారాయణ నాగరత్నమ్మ గాయపడ్డారు. వారిలో ఆదినారాయణ పరిస్థితి అత్యంత విషమగా ఉండడంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. కానీ మధ్యాహ్న సమయం కావడంతో సంబంధిత సిబ్బంది ఉద్యోగులు తమ బాధ్యతలను పూర్తిగా మరిచిపోయి విధులకు హాజరు కాలేదు. దీంతో తప్పని పరిస్థితుల్లో అత్యంత విషమంగా ఉన్న ఆదినారాయణను నగరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని వైద్యులు వైద్య సిబ్బంది కనీసం తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించడం లేదని పర్యవేక్షించే అధికారులే పూర్తిగా కరువయ్యారనే ఉద్దేశంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సేవలను అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలోనే తాము తప్పని పరిస్థితుల్లో బయటికి వెళుతున్నామంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ప్రగల్భాలు పలుకుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జిల్లాలో ఇలాంటి పరిస్థితి నెలకొని ఉండడంపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది పర్యవేక్షించకపోవడం వైద్యులు లేకపోవడంతో బయటకు వెళ్తున్నామంటూ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.



## భావితరాల పిల్లల భవిష్యత్ ఆరోగ్యానికి పునాది అంగన్వాడీలు

### బాల్య వివా హాలపై విస్తృతంగా అవగాహన కల్పించండి

### అంగన్వాడీలకు సెల్ ఫోన్ పంపిణీ చేసిన మంత్రి సవిత

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** భావితరాల పిల్లల భవిష్యత్ ఆరోగ్యానికి పునాది అంగన్వాడీలను మంత్రి సవిత తెలిపారు. పెనుకొండ లోని క్యాంపు కార్యాలయంలో పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 459 మంది అంగన్వాడీ వర్కర్లకు 5జీ సామ్సంగ్ ఫోన్‌లను అందచే శారు. నియోజకవర్గ వ్యాప్తంగా 57 మంది అంగన్వాడీ మినీ వర్కర్లను మెయిన్ వర్కర్‌గా ఉన్నతీకరిం చారు. వారికి ధ్రువీకరణ పత్రాలు మంత్రి సవితమ్మ అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు సెల్ ఫోన్‌లను పంపిణీ చేయడం జరుగుతోం దని తెలిపారు. అంగన్వాడీలు ప్రతి రోజూ బాల సంజీవని, పోషణ్ ట్రాకర్, మాతృ వందన యోజన తదితర యాప్‌లలో పిల్లల పోషణ, బరువు, ఎత్తు కొలతలు వంటి వాటిని నమోదు చేయాలన్నారు. పిల్లల కు మరో తల్లిలాగా అన్నీ నేర్పేది అంగన్వా డీలేనన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో పరి శుభ్రమైన వాతావ రణం ఉండాలని తెలిపారు. నియోజక వర్గంలో పెండింగ్‌లో ఉన్న అన్ని అంగ న్వాడీ భవనాలను పూర్తి చేస్తామని తెలిపారు. అదేవిధంగా బాల్య వివాహాలపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించి బాల్య వివాహాలను అరికట్టాలని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ అధికారులు, నియోజకవర్గం లోని అంగన్వాడీలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నరసింహా స్వామికి ప్రత్యేక పూజలు



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలో మల్లాపురం గ్రామ సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామికి కార్తీక మాసం శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు సుబ్రహ్మణ్యం స్వామి వారి ఆధ్వర్యంలోగంగాభిషేకం పంచామృతాభిషేకం పుష్పాభిషేకం నిర్వహించి మహా మంగళారతులు నిర్వహించారు అనంతరం ముత్తాతలకుమహా మంగళారతులు నిర్వహించారు అనంతరం భక్తదులకు తీర్థ ప్రసాద తీర్థ ప్రసాదలు వినియోగించారు ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు రాయదుర్గం పట్టణం నుండి మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి కర్ణాటక ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున దర్శించుకున్నారు

## జమ్మలబండలో గ్రామం శ్రీ కాల్లాపుర మహాలక్ష్మి దుర్గమ్మ జాతరకు శ్రీకారం



**గుడిబండ మేజర్ న్యూస్:-** గుడిబండ మండలంలోని జమ్మలబండ గ్రామంలో ఐదు సంవత్సరాల విరామం తర్వాత శ్రీ కాల్లాపుర మహాలక్ష్మి దుర్గమ్మ జాతరను ఫిబ్రవరి 22 నుంచి 24 వరకు ఘనంగా నిర్వహించనున్నారు. గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనాథ్ మూర్తి, గ్రామ పెద్దలు, ఏడ గ్రామాల ప్రతినిధులు కలిసి ఏర్పాట్లపై సమీక్షించి, గ్రామస్థులే స్వయంగా పండుగను నిర్వహించాలని తీర్మానించారు. పల్లకీ ఊరేగింపు, హారతులు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తుల సౌకర్యార్థం రవాణా, వసతి, వైద్య సదుపాయాలు కల్పించనున్నట్లు పెద్ద ఎత్తున నిర్వాహకులు తెలిపారు.

### సమాజంలో బాధ్యతా యుతమైన

# పౌరులుగా మారాలి

**–ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భవ్యానంద మాతాజీ పిలుపు**

**తనకల్లు, మేజర్ న్యూస్:** ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో శనివారం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన హిందూ సమ్మేళన .. శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి శ్రీ కైలాస ఆనంద ఆశ్రమానికి చెందిన భవ్యానంద మాతాజీ, సుధాకర్ హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా భవ్యానంద మాతాజీ మాట్లాడుతూ భారత్ ను కేంద్రంగా చేసుకొని ఆర్ఎస్ఎస్ ఆవిర్భ వించిందని, భారత్ విశ్వగురువుగా ఎదగాలనే లక్ష్యంతో సంఘ్ తన ప్రయాణాన్ని కొనసాగిస్తోందని తెలిపారు. 'భారత్ మాతా కీ జై' అనే భావన నుంచే సంఘ్ పనికి ప్రేరణ ఉద్భవించిందన్నారు. ప్రతి హిందువులో బాధ్యతాయుతమైన పౌర భావనను పెంపొందించడమే ఆర్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.సత్యం, ప్రేమ హిందూ ధర్మానికి మూలస్తంభాలని పేర్కొన్న మాతాజీఢ అవి వేర్వేరుగా కనిపించినప్పటికీ అంతిమంగా ఒకటేనన్నారు. ప్రపంచం ఒప్పందాల మీద కాదు, సాన్నిహిత్యం మీద నడవాలని, మానవ సంబంధాలు లావాదేవీలుగా మారకూడదని సూచించారు.స్నేహం, ఉదాసీనత, ఆనందం, కరుణ వంటి విలువలను ఆధారంగా చేసుకుని సమాజం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.




అంతర్జాతీయ సంస్థలు శాశ్వత శాంతిని నెలకొల్పడం లో విఫలమయ్యాయని, మత సమతుల్యతతో కూడిన భారతీయ దృక్పథం ద్వారానే ప్రపంచ సమస్యలకు పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొ న్నారు. ప్రపంచంలోని అనేక దేశాల్లో అక్కడి సంస్కృతి, స్వభా వానికి అనుగుణంగా స్వయంసేవక్ సంఘ్‌లను ఏర్పాటు చేసుకుంటున్నారన్నారు. భారతీయ ఆలోచన విధానం ప్రపంచాన్ని ఆకర్షిస్తున్నదనే దానికి ఇదే నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి హసనాపురం చంటి, బిజెపి మండల కన్వీనర్ బాబు రెడ్డి, బాలాజీ, ఆంజనేయులు, సురేష్, నరేష్, వెంకటరమణ, సురేంద్ర, బాబా ఫక్రుద్దీన్, జానకిరామ్, లచ్చప్ప, రాజన్న, భార్గవ, గ్రామస్తులు నాగభూషణం శెట్టి, సత్యనారాయణ సతీష్, సురేష్, అభిలాష్, ఆనంద్ యోగి, దామోదర, శ్రీనివాసులు, రమేష్,సోంపాలెం నాగభూషణం, రెడ్డప్ప రెడ్డి, లతోపాటు భజన బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### రైతులకు సరిపడా యూరియాను

# అందుబాటులో ఉంచాం

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండలంలో ఎరువుల దుకాణాలను, యూరియా అందుబాటులో ఉన్న 4 రైతు సేవా కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి వి. లోకేశ్వర్ రెడ్డి సందర్శించి తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ దుకాణ యజమాను దారులకు ఎప్పటి కప్పుడు యూరియా లభ్యత సమాచారాన్ని వ్యవసాయ అధికారికి తెలియజేస్తూ అలాగే కృత్రిమ కొరత సృష్టించి ఎంఆర్పి కంటే అధిక ధరలకు అమ్మినట్లు అయితే కఠిన చర్యలు తప్పవు అని వారు హెచ్చరించారు. అలాగే ఎరువులు ఈపాస్ మిషన్ కు, ఫిజికల్ స్టాక్ కు సరి సమా నంగా ఉండాలని షాపు బయట స్టాక్ బోర్డులో లభ్యత, ధరల వివరాలను ఎంట్రీ చేయాలని సూచించారు. అలాగే మండలంలోని 8 రైతు సేవా కేంద్రాలకు గాను 4 రైతు సేవా కేంద్రాల్లో యూరియా, కాంప్లెక్స్ ఎరువులను అందుబాటులో ఉంచామని మిగతా ఆర్ఎస్కే లకు సోమవారం లోపు అందుబాటులో ఉంచుతామని వారు తెలిపారు. అలాగే ప్రతి రైతుకు పంట వేసినంతవరకే సరిపడ యూరియా ఇవ్వాలని మోతాదుకు మించి యూరియాని వాడరాదని వారి హెచ్చరించారు. అలాగే ఎప్పటి కప్పుడు కియోస్కో సేల్స్, డిబిటి సేల్స్ పూర్తి చేసి స్టాక్ రిజిస్టర్ లో అమ్మకం మరియు నిల్వల సమాచారాన్ని ప్రతిరోజు సాయంత్రం 5 గంటల్లోపు మండల వ్యవసాయ అధికారికి తెలపాలని వారు హెచ్చరించారు.

## పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసి ఆవేదన వ్యక్తం చేసిన వైసిపి కౌన్సిలర్ చిన్నమ్మ



**హిందూపురం మేజర్ న్యూస్:** - చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ యర్రాతి వారి పల్లెలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన హిందూపురం వైసిపి కౌన్సిలర్ చిన్నమ్మ తన కుటుంబ సభ్యులతో కలిసి వారిని కలిసిన సందర్భంగా రాజకీయ కక్షతో తమ కుటుంబాన్ని వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.హిందూపురం నియోజకవర్గం టిడిపి నాయకులు రాజకీయ కక్షతో తన భర్త, వైసిపి మాజీ బీ-బ్లాక్ కన్వీనర్ సీఎన్‌పి నాగరాజు మీద కేసులు బనాయించి, దాదాపు మూడు నెలల పాటు జైలులో ఉంచారని చిన్నమ్మ తెలిపారు. వైసిపి బలోపేతం కోసం తమ కుటుంబం ఎంతో కష్టపడిందని, తన భర్తకు, కుటుంబానికి రక్షణ కల్పించాలని మాజీ మంత్రిని వేడుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మీ కుటుంబానికి వైసిపి ఎల్లవేళలా అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.

## ప్రశాంతంగా పంచాయితీ షాపు రూముల వేలం



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్** మండల కేంద్రమైన పెద్దవడుగూరు లో ఉన్న పంచాయితీ షాపు రూముల వేలం శనివారం ప్రశాంతంగా జరిగింది ఉన్న 12 రూములకు గాను ఒక రూముకు మాత్రమే పోటీ వేలం జరగగా మిగిలిన ఏడు రూములు నామమాత్రపు పెంపుతో పాత గుత్తి దార లేదక్కించుకోగా మరో మూడు రూములు పోటీ దారులు లేక ఖాళీగా నిలిచిపోయాయి ఆశావహులు ఎవరైనా ఉంటే పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి సంప్రదించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీదేవి సర్పంచ్ గూడూరు వరలక్ష్మి పంచాయతీ కార్యదర్శి పుష్పావతి సిబ్బంది పాల్గొన్నారు.



### ప్రతి మహిళను లక్షాధికారిగా చేయడమే

# సీఎం చంద్రబాబు లక్ష్యం

**ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలోని ప్రతి మహిళ ఎంటర్ ప్రేన్యూర్ గా ఎదగాలని శిశీగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు.ప్రతి మహిళను లక్షాధికారిగా చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగాపెట్టుకున్నారని ఎమ్మెల్యే తెలియజేశారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్విఇపి స్టార్టప్ విలేజ్ ఎంటర్ ప్రేన్యూర్ కార్యక్రమం పై వెలుగు సిబ్బంది, ప్రాజెక్ట్ డైరెక్టర్ లతో ఎమ్మెల్యే శ్రావణి శ్రీ రివ్యూ సమావేశాన్ని నిర్వహించడం జరిగినది. వెలుగు, సెర్ప్ ద్వారా అమలు జరుగుతున్న కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఒక ఎంటర్ ప్రేన్యూర్ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమని,ఆ విధంగా అందరూ కృషి చేయాలని సూచించారు.ప్రతి ఒక్క సీఆర్పీ గ్రామం నందు ఔత్సాహికులైన ఎంటర్ ప్రేన్యూర్ లను గుర్తించి,అవగాహన కల్పించి, ఏర్పాటు చేసుకొను వ్యాపారం పై శిక్షణ ఇప్పించి యూనిట్లను గ్రౌండ్ చేయవలెనని కోరడమైనది.అదేవిధంగా గ్రామాల నందు ఈనారీలను సెలెక్ట్ చేసి ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువయ్యే విధంగా చూడాలని ఏ.పీ.ఎం. లను, సీ.సీ. లను ఆదేశించారు.గ్రామాలలో ఎటువంటి సమస్యలున్న ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించటానికే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు.

## రీ సర్వే గ్రామసభపై అవగాహన ర్యాలీ



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని మల్లమీదపల్లి గ్రామ పంచాయతీ నందు శనివారం రీ సర్వే గ్రామసభపై అవగాహన ర్యాలీ కార్యక్రమం తహశీల్దార్ బాబురావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రీ సర్వే నిర్వహణపై గ్రామ సభను ఏర్పాటు చేసి సర్వేపై ప్రజల అభిప్రాయాల సేకరణ కొరకు ఏర్పాటు చేయడం జరిగిందని తహశీల్దార్ బాబురావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ కొండయ్య , వైస్ ఎంపీపీ భారతిప్రతాప్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ జాఫర్ వలి, విఆర్వో రామ్మోహన్, గంగాధర్, రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

### గుండువారిపల్లి వాసులతో

# ఎస్సై గోపాలకృష్ణ సమావేశం

**అమడగూరు, మేజర్ న్యూస్:** మండలం లోని గుండువారిపల్లి ప్రజలతో ఎస్సై గోపాలకృష్ణ సమావేశం నిర్వహించారు. ఎస్ ఐ మాట్లాడుతూ మంచి పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పాలని ఒకరినొకరు ద్వేషించి గొడవలకు వెళ్లరాదని, మంచి మనసుతో ఒకరిని ఒకరు స్నేహభావంతో మెలగాలని తెలియజేశారు. ఏదైనా చిన్న చిన్న సమస్యలు వస్తే గ్రామాల్లోని సర్దుకొని పోవాలని అలా కాకుండా పోలీసు వారి దృష్టికి వస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని, కేసులు కడితే మీ పిల్లల భవిష్యత్తు మీ కుటుంబ భవిష్య త్తు మీ గ్రామాల్లో కూడా మంచి భవిష్యత్తు మంచి వాతావరణం ఉండదని, కోర్టులకు వెళితే ఎంతటి వారైనా ఆర్థిక ఇబ్బందులు పడతారని అలాంటి దోరణా నికి ఓడి కట్టరాదని గ్రామాల ప్రజలంతా ఐకమత్యంగా ఉండాలని ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా గ్రామాల పేకాట గానీ కర్ణాటక మద్యం అమ్మే వారి పైన కఠినమైన చర్యలు ఉంటాయని ఎంతటి పెద్ద వారు చెప్పిన పోలీస్ వారి వినరని ఎస్సై గోపాలకృష్ణ తెలియ జేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆసుపత్రికి చేరిన బస్సు

**కార్మికుడికి అత్యవసర పరిస్థితి అవసరం పై ఆసుపత్రికి చేరుకున్న ఆర్టీసీ బస్సు**



**అనంతపురం, మేజర్ న్యూస్:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఆర్టీసీ బస్సు చేరుకుంది. అనంతపురం ఆర్టీసీ డిపోలో కార్మికుడికి ప్రమాదవశాత్తు ప్రమాదం చోటు చేసుకోవడంతో అక్కడి సిబ్బంది యాజమాన్య ఉద్యోగులు అతనిని హుటాహుటిన ఆర్టీసీ బస్సులోనే అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. గతంలో ఆర్టీసీకి ప్రత్యేకంగా అంబులెన్స్ ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉండేవని ప్రభుత్వంలోకి విలీనం అయిన తర్వాత కనీస సేవలు పూర్తిగా లేకుండా పోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తప్పని పరిస్థితుల్లోనే సదరు కార్మికుడిని అత్యవసర పరిస్థితుల్లో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఆర్టీసీ బస్సులోనే తరలించాల్సిన పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం నామమాత్రపు ప్రభుత్వ ఆర్టీసీ బస్సు అని తమకు వసతులు ఏమాత్రం కల్పించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణం పాయ స్థితి నెలకొనడంతో ఆర్టీసీ బస్సులోనే తరలించాల్సిన పరిస్థితి నెలకొందని వారు ఆపోయారు.

## ఘనంగా ఖాజా గరీబ్
# నవాబ్ ఉత్సవం

### – రెండవ రోడ్లో అన్నదాన కార్యక్రమం





అనంతపురం, డిసెంబర్ 27 : నగరంలోని రెండవ రోడ్డు ఇందిరానగర్ లో గుల్మనే ఖాజా గరీబ్ నవాజ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 12వ ఖాజా గరీబ్ నవాబ్ ఉరుసు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఖాజా గరీబ్ నవాబు ఉరుషు ఉత్సవం సందర్భంగా నగరంలోని రెండవ రోడ్డు లో ఇందిరానగర్ లో కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



## ఆర్ట్స్ కళాశాలలోని జియాలజి విభాగానికి పుస్తకాల వితరణ

అనంతపురం విద్య మేజర్ న్యూస్ మైన్స్ అండ్ జియాలజి విభాగంలో పనిచేస్తున్న ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థి డా.వరప్రసాద్ రెడ్డి జియాలజి విద్యార్థుల కోసం కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అవ్వడానికి 30 వేలు విలువ చేసే పుస్తకాలను కళాశాల ప్రిన్సిపాల్ డా. పద్మశ్రీ కి అందించి, విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్రిపరేషన్ గురించి సలహాలు సూచనలు అందించారు.

## ప్రత్యేక పూజలు

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాలపాటి దీన్నె ఆంజనేయస్వామి ఆలయంలో కార్తీక శనివారం సందర్భంగా ఉదయం నుండి ఆలయశుద్ధి, అభిషేకాలు అర్చనలు, ప్రత్యేక పూజలు తో పాటు దూప దీప నైవేద్యాలను సమర్పించారు. విచ్చేసిన భక్తాదులకు దర్శనభాగ్యం కల్పించారు. పలు ప్రాంతాల నుండి భక్తాదులు విచ్చేసి స్వామివారి కృపలో పాత్రులయ్యారు. కార్తీక మాస శనివారం సందర్భంగా ఆలయాలు కిటకిట లాడాయి. శ్రీరామ నామ స్మరణతో భక్తాదులు ఆధ్యాత్మికతలో ఆసీనులయ్యారు.

## ఎం అగ్రహారంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం



**తాడిమర్రి మేజర్ న్యూస్ :-** ఎం అగ్రహారం గ్రామంలో శనివారం అయ్యప్ప స్వామి గ్రామోత్సవం భక్తుల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామంలోని అయ్యప్ప స్వామి ఆలయం నుండి స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గ్రామమంతా భక్తి శ్రద్ధలతో మేళవించి, పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అయ్యప్ప మాలధారులచే భజనలు నిర్వహించగా, సాయంత్రం గ్రామోత్సవం ఘనంగా జరిగింది. మహిళలు సంప్రదాయ వేషధారణలో స్వామివారికి హారతులు ఇచ్చి ఊరేగింపులో పాల్గొన్నారు. చిన్నారులు, యువకులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కీర్తనలు ఆలపించారు. ఊరేగింపు సందర్భంగా డప్పు వాయిద్యాలు, మంగళ వాద్యాలు, నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఊరేగింపును భక్తులు పూలతో స్వాగతించారు. అనంతరం ఆలయంలో స్వామివారికి మహా మంగళ హారతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు విశేషంగా పాల్గొన్నారు. గ్రామోత్సవం విజయవంతంగా నిర్వహించినందుకు ఆలయ కమిటీ సభ్యులను భక్తులు అభినందించారు. గ్రామంలో శాంతి, సౌభాగ్యం, సమృద్ధి కలగాలని అయ్యప్ప స్వామిని భక్తులు ప్రార్థించారు

## దళితులంటే అంత చిన్న చూపు తగదు



**తాడిమర్రి మేజర్ న్యూస్:** తాడిమర్రి మండలం మండలం పుల్లపల్లి గ్రామంలో దళితులైన ధనుంజయ, పార్వతి కుటుంబాలపై జరిగిన హత్యాయత్నం ఘటన నాగరిక చర్య అని బీఎస్పీ నాయకులు సాకే విజయ్ కుమార్ పేర్కొన్నారు. నిందితులకు మంత్రి సత్యకుమార్ అండదండలు ఉన్నాయన్న ఆరోపణలు, పోలీసుల సమక్షంలోనే వారు స్వేచ్ఛగా తిరగడం ప్రజాస్వామ్య వ్యవస్థకే పెను సవాల్గా మారిందన్నారు.రాజ్యాంగం కల్పించిన ఎస్సీ, ఎస్టీ అత్యాచార నివారణ చట్టం1989 ప్రకారం స్టేషన్ బెయిల్ కూడా లభించని ఈ ఘోరమైన కేసులో, నిందితులను రిమాండ్ పేరుతో ఇంటికి పంపడం చట్టాన్ని అపహాస్యం చేయడమే. ఇది బాధిత దళిత కుటుంబాలపై మరోసారి జరిగిన న్యాయహత్యగా భావించాల్సి ఉంటుంది.బాధితుల ఫిర్యాదులనుపక్కనపెట్టి, పోలీసులు సొంతంగా కథలు అల్లుతున్న తీరు వెనుక ఎవరి ఒత్తిళ్లు పనిచేస్తున్నాయో ప్రజలకు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. చట్టాన్ని రక్షించాల్సిన వ్యవస్థే నిందితులను రక్షించేలా వ్యవహరించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. నిందితులను తక్షణమే నిందితులను జైలుకు పంపి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోకపోతే బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ మరియు ఇతర నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోబహుజన చైతన్య వేదిక వ్యవస్థాపకులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ ,గౌరవ అధ్యక్షులు బాబు ప్రసాద్ ,ట్రెజరర్ రామాంజనేయులు ,మారుతి ,ఉమ్మడి అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య పాల్గొన్నారు.

## అనంతపురంలో హత్యాయత్నం కేసు నిందితులు అరెస్ట్!!

### 14 రోజుల రిమాండ్ , రెడ్డిపల్లి జిల్లా జైలుకు తరలింపు!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్** అనంతపురం నగరంలో చోటుచేసుకున్న హత్యాయత్నం ఘటనలో కీలక మలుపు తిరిగింది. అనంతపురం టౌన్ పరిధిలోని అరవింద నగర్, చర్చ్ సమీపంలో గత నెల 21వ తేదీ రాత్రి జరిగిన కత్తిపోట్ల ఘటనలో నిందితులైన ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు.నాయక్ నగర్కు చెందిన చాకలి రాజా అనే వ్యక్తిపై దేవరకొండ అజయ్, షేక్ మహమ్మద్ సోహిల్, అక్రమ్ అనే ముగ్గురు వ్యక్తులు కత్తితో దాడి చేసి హత్యాయత్నం చేసిన ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై అనంతపురం 1 టౌన్ పోలీస్ స్టేషన్లో హత్యాయత్నం కింద కేసు నమోదు చేశారు.ఈ కేసులో భాగంగా అనంతపురం టౌన్ ఒబుల దేవర నగర్కు చెందిన ఆా-2 షేక్ మహమ్మద్ సోహిల్, ఆా-3 అక్రమ్లను ఈరోజు ఉదయం అనంతపురం 1 టౌన్ సీఐ అరెస్ట్ చేసి గౌరవ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం మెజిస్ట్రేట్ గారు వారికి 14 రోజుల రిమాండ్ విధిస్తూ రెడ్డిపల్లి జిల్లా జైలుకు తరలించేందుకు ఆదేశాలు జారీ చేశారు.నిందితుల అరెస్టుతో కేసు దర్యాప్తు కీలక దశకు చేరిందని పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు సమాచారం.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఇటువంటి ఘటనలపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

### జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శికి అభినందనలు

# తెలియజేసిన టీడీపీ నేతలు



**కూడేరు మేజర్ న్యూస్:-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు, ఆర్థిక శాఖ మంత్రి అయ్యావుల కేశవ్ ఆశీస్సులతో మూడోసారి అనంతపురం జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శిగా గుండారపు శ్రీధర్ చౌదరి నియమితులయ్యారు.ఆయనను ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల పరిధిలోని ఇప్పేరు గ్రామ,పంచాయతీ అంతరగంగ గ్రామ టీడీపీ నాయకులు ఆయనను తన నివాసంలో కలిసి అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇప్పేరు టీడీపీ ఉపాధ్యక్షులుమల్లికార్జున,టిడిపి నాయకులు దానిమీక, శ్రీనివాసులు నాయుడు,దేవా, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల స్టాక్ వివరాలను
# నోటీస్ బోర్డులలో ప్రకటించాలి

**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి వెంకటరమణ రైతు సేవా సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఏవో వెంకటరమణ చారి మాట్లాడుతూ ప్రతి రైతు సేవా కేంద్రంలో సిబ్బంది ఎరువులకు సంబంధించిన స్టాక్ బోర్డు డిస్ప్లే ఏర్పాటు చేయాలన్నారు. ఎరువులకు సంబంధించిన రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని,అదేవిధంగా రైతులకు సంబంధించిన వివరాలు జాబితా కూడా కచ్చితంగా అందుబాటులో పెట్టుకొని మెయింటైన్ చేయాలని తెలియజేశారు. అదే విధంగా ఎరువులు వచ్చిన వెంటనే తప్పనిసరిగా రైతులకు తెలియ జేసి ఎరువుల పంపిణీ చేయాలి అని, పంట పెట్టిన ప్రతి రైతుకు రబీ 2025 కు సంబంధించి ఈ క్రాప్ బుకింగ్ చేయాలన్నారు. వేరుశనగ అవసరం ఉన్న రైతు లు అమడగూరు రైతు సేవ కేంద్రం లో సంప్రదించాలని తెలియజేశారు. 30 కేజీల బ్యాగ్ కు రైతులు 1656 రూపాయలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెకెపల్లి రైతు సేవాధికారి అరవిందు, బాబ్జాను, అస్లాము, శిరీష, రోజా, వినోద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అగళి విద్యార్థిని దీక్షిత రాష్ట్రస్థాయిలో విజేత






**అగళి మేజర్ న్యూస్:** కౌశల్ 2025 రాష్ట్రస్థాయి సైన్స్ ప్రతిభా అన్వేషణ పోటీలలో సత్యసాయి జిల్లా నుంచి అగళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బి. దీక్షిత రాష్ట్రస్థాయిలో 4వ స్థానంలో విజేతగా నిలిచింది. ఆదివారం తిరుపతిలోని నేషనల్ సాంస్క్రిట్ యూనివర్సిటీ నందు నిర్వహించిన కౌశల్ సైన్స్ పోటీలో దీక్షిత విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మాత్యులు మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతులమీదుగా ప్రశంసా పత్రం మరియు కౌశల్ రాష్ట్రస్థాయి మెమొంటోను దీక్షిత అందుకున్నారు. ఈ క్రమంలో గైడ్ టీచర్ బి. షబ్బీర్ కూడా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా అగళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మస్తాన్ ఖాన్, గైడ్ టీచర్ బి.షబ్బీర్ , మండల విద్యాధికారులు కృష్ణమూర్తి రాజు, జి. చంద్రశేఖర్ నాయుడు పాఠశాల సిబ్బంది వారిని అభినందిస్తూ ప్రశంసించారు.

## అన్నా చెల్లెలు అనారోగ్యంతో మృతి



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండలం కొట్టువారిపల్లి పంచాయతీ జవకల గ్రామంలో నివాసం ఉండే దేరంగుల నారాయణ స్వామి కడుపు నొప్పితో బాధపడుతూ ఉండేవారు హఠాత్తుగా కడుపు నొప్పి ఎక్కువ అవ్వడంతో తిరుపతి హాస్పిటల్ కు తీసుకువెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది. ఇతనికి ఒక భార్య ఒక కుమారుడు ఉండగా అతని భార్య గత పది సంవత్సరాలుగా పక్షవాతంతో అనారోగ్యంతో మంచానికి పరిమితమైంది.నారాయణస్వామి చెల్లెలు అంజమ్మ అనారోగ్యంతో ఉండగా ఆమె కూడా శుక్రవారం రాత్రి మరణించడం జరిగింది. ఆమెకు భర్త ఒక సంవత్సరం కిందటే చనిపోవడం జరిగింది. ఆమెకు ఒక కూతురు జనని పాప ఉన్నది ఇరు కుటుంబాలు పిల్లలు అనాథలుగా మారారు. వీరు కుటుంబాలకు ఆర్థిక సహాయం 5000 రూపాయలు వడ్డే ఓబన్న ఆసియా సాధన కమిటీ తరపున ఇవ్వడం జరిగింది. వడ్డే ఓబన్న ఆసియా సాధన కమిటీ సభ్యు లకు తెలిసిన వెంటనే హుటాహుటిన బయలుదేరి వారు ఇరు కుటుంబాలకు తక్షణ సాయం చేయడం జరిగింది వీరిద్దరూ పిల్లలు ఆ కుటుంబం అనాథలు అవడంతో తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని వారి చదువులకు ప్రభుత్వం అండదండలు ఉండి సహాయ సహకారాలు అందిస్తారని ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో స్వతంత్ర సమర యోధుడు వడ్డే ఓబన్న ఆశయ సాధన కమిటీ వారు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఆమడగూరు వడ్డెర సంఘం గౌరవ అధ్యక్షులు వల్లిపి అమర, అధ్యక్షులు పిఆర్పి రమణ , ఉపాధ్యక్షులు గుర్రంకొండ తిరుపాల్ ,ప్రధాన కార్యదర్శి ముంక మూతిక జయరాంపి అర్ పి మాజీ కన్వీనర్ గుర్రంకొండ సోమశేఖర్,కోశాధికారి ఈడగుట్ట రామప్ప, కార్యదర్శి గుర్రంకొండ రవీందర్ నివాళులర్పించారు.

# వైసిపి కార్పొరేటర్ కుమారుడు అక్రమ అరెస్టుపై నిరసన

- టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు, కార్యకర్తల బైఠాయింపు
- అధికార పార్టీ .. రాజకీయ కక్ష సాధింపు పై మండిపాటు
- రెచ్చగొట్టేలా వ్యవహరించిన త్రీటౌట్ సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ వైసీపీ శ్రేణుల ఆగ్రహం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోనీ గుల్జార్‌పేటకు చెందిన వైసీపీ కార్పొరేటర్ ముంతాజ్ బేగం కుమారుడు దాదు అక్రమ అరెస్టును నిరసిస్తూ వైసీపీ నాయకులు స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ప్రధాన రహదారిపై నాయకులు, కార్యకర్తలు బైఠాయించి.. అధికార పార్టీ నాయకులు, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ గుల్జార్‌పేటలో రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణంలో భాగంగా నాలుగు రోజుల క్రితం కాలువపై నిర్మాణాలను





తొలగించిన నగర పాలక సంస్థ అధికారులు, కాంట్రాక్టర్... అదే సమయంలో కాలువపై ఉన్న టీడీపీ జెండా దిమ్మె కూడా తొలగింపు చేశారన్నారు. రాజకీయ కక్షసాధింపులో భాగంగా టీడీపీ నేతల ఫిర్యాదుతో వైసీపీ మైనార్టీ నేత దాదును టూటౌన్ పోలీసులు అరెస్టు చేశారని విమర్శించారు. ఆందోళన చేస్తున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలను రెచ్చగొట్టేలా వ్యవహరించిన త్రీటౌన్ సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ పై వైసీపీ శ్రేణులు.. ఆగ్రహం వ్యక్తం చేసి తీవ్రస్థాయిలో వాగ్వాదానికి దిగారు. సమాచారం తెలుసుకున్న డి.ఎస్.పి శ్రీనివాసరావు టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు చేరుకొని వైసీపీ నాయకులతో చర్చించారు. ఈ ఆందోళనలో వైసీపీ సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి సాహిత్య, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్, వైసీపీ నగర అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు పెన్నోబిలేసు, మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీదేవి, వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుల్జారిపేటలో రాజకీయజెండాల గొడవ

# రోడ్డుపై ధర్నా వరకు..!

**వైసీపీ కార్పొరేటర్ కుమారుడిపై కేసు నమోదు, స్టేషన్ ముట్టడితో ఉద్రిక్త వాతావరణం**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం నగరంలోని గుజారిపేట ప్రాంతంలో రెండు రాజకీయ పార్టీల జెండాల తొలగింపు అంశం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. కాలువ పనులలో భాగంగా వైసీపీకి చెందిన కార్పొరేటర్ కుమారుడు, టీడీపీ పార్టీ జెండాను తొలగించడంతో ఈ వివాదం మొదలైంది.టీడీపీ జెండా తొలగింపుపై వైసీపీ శ్రేణులు సోషల్ మీడియాలో 'రప్ప రప్ప' అంటూ ట్యాగులు వైరల్ చేయడం రాజకీయ వేడి మరింత పెంచింది. దీనిపై ఆగ్రహించిన టీడీపీ నాయకులు, వైసీపీ నాయకులతో వాగ్వాదానికి దిగడంతో పాటు, రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదు ఆధారంగా రెండో పట్టణ పోలీసులు వైసీపీ కార్పొరేటర్ కుమారుడిపై కేసు నమోదు చేశారు. అయితే దీనిని అక్రమ కేసుగా పేర్కొంటూ, వైసీపీ అనంతపురం జిల్లా పార్టీకి చెందిన సుమారు 30 మంది నాయకులు రెండో పట్టణ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకుని తీవ్ర ఆందోళనకు దిగారు."రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే కేసులు బనాయించారు" అంటూ నినాదాలు చేస్తూ, పోలీస్ స్టేషన్ ముందు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో రెండో పట్టణ సీఐ శ్రీకాంత్, మూడో పట్టణ సీఐ అక్కడికి చేరుకుని, రోడ్డుపై ఆందోళన చేయడం చట్టవిరుద్ధమని, ఫిర్యాదులు ఉంటే చట్టపరంగా ముందుకు వెళ్లాలని నాయకులకు వివరించారు.అయితే దీనికి స్పందించిన వైసీపీ నాయకులు, సీఐలపై వేలు చూపిస్తూ "మీ అంతు చూస్తాం" అంటూ తీవ్ర స్థాయిలో దురుసుగా ప్రవర్తించినట్లు సమాచారం. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.ఈ ఘటనపై స్పందించిన రెండో పట్టణ సీఐ శ్రీకాంత్, మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పోలీస్ విధులకు ఆటంకం కలిగించడం, బెదిరింపులకు పాల్పడటం వంటి ఆరోపణలతో సుమారు 20 మంది వైసీపీ నాయకులపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.గుల్జారిపేట ఘటనతో అనంతపురం నగరంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు పోలీసులు అప్రమత్తంగా ఉండగా, ఆ ప్రాంతంలో భద్రతను పెంచారు.

## ప్రశాంత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి

**- ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి**



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ప్రశాంత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని తాడిపత్రి ఏ ఎస్పి రోహిత్ కుమార్ చౌదరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన గురువారం తాడిపత్రి పట్టణ పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. డిసెంబర్ 31 రాత్రి జరిగే న్యూ ఇయర్ వేడుకల్లో డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, డ్రగ్స్ వంటి అంశాలను ఉపేక్షించేది లేదని అన్నారు.అలాగే ద్విచక్ర వాహనంపై వెళ్ళ సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని,ట్రిపుల్ రైడింగ్ నిషేధమని తెలిపారు. అలాగే ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు తీయడం, అధిక శబ్ద కాలుష్యం తో సమస్య సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కుందుర్పి పంచాయతీలో వేలం పాట

**కుందుర్పి (మేజర్ న్యూస్)** మండల కేంద్రమైన కుందుర్పి గ్రామపంచాయతీలో వేలంపాట నిర్వహించినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి యల్లక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక రామాలయంలో ఏర్పాటు చేసిన వేలం పాటలో సర్కారుతోపులో ఉన్న చింత తోపు,మార్కెట్ లు వేలంలో 3.4 లక్షలు దక్కించుకున్నట్లు తెలిపారుఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారుతీశ్వరి రామ్మూర్తి గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



**కుందుర్పి(మేజర్ న్యూస్)** మహిళలు అన్ని రంగాలతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆర్డిటి మహిళా డైరెక్టర్ విశాల పేర్కొన్నారు. మండల కేంద్రమైన కుందుర్పి లో గురువారం శ్రీలక్ష్మీ మహిళా కోఆపరేటివ్ బ్యాంక్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఆమె పాల్గొన్నారు. బ్యాంకు ప్రారంభం అనంతరం ఆమె మాట్లాడుతూ కుందుర్పి మండలంలోని 36 గ్రామాలలో 245 మహిళా సంఘాలలో దాదాపు 2400 మంది మహిళలు ఉన్నారని, వాళ్ళందరి సౌకర్యం 42 లక్షల రూపాయలతో శ్రీలక్ష్మీ మహిళా కోఆపరేటివ్ బ్యాంకు ను మండల కేంద్రంలో ఏర్పాటు చేశాం.తక్కువ వడ్డీతో ఇందులో రుణాలు తీసుకుని వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రుణాలను ఇబ్బంది కలగకుండా సక్రమంగా చెల్లించాలన్నారు,ఇక్కడ బ్యాంకు ఏర్పాటు మహిళల ఆర్థికంగా ఎదిగేందుకు ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నిరంజన్,రామాంజనేయులు వెంకటేష్,రవి,భాగ్యమ్మ, ఎకాలజీ సిబ్బంది లక్ష్మికాంత్ నారాయణ, టీటిఎం నాగభూషణ్, బ్యాంక్ సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు